మనం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి భువనగిరి

సోమవారం | 1 | జనవరి | 2018 | పేజీలు : 16



నయా జోష్

జిల్లాలో ఘనంగా న్యూ ఇయర్ 2018 వేడుకలు

"గడిచిన కాలమానికి (2017) వీడ్కోలు పలుకుతూ.. నూతన ఆంగ్ల సంవత్సరానికి ఉమ్మడి జిల్లాల వాసులు ఘనంగా స్వాగతం పలికారు. యువతీయువకులు, చిన్నలు, పెద్దలు ఇలా ప్రతి ఒక్కరు ఆదివారం అర్ధ రాత్రి పొద్దుపోయే (సోమవారం తెల్లవారు ఝాము) వరకు ఉత్తేజపరమైన వాతావరణంలో గడిపారు. ఇల్లు, వీధులు, రహదారులు, వ్యాపార దుకాణ సముదాయాలు, మద్యం దుకాణాలు, రెస్టారెంట్లు, రిస్టార్టులు ఇలా ఎక్కడ చూసిన పండుగ వాతావరణం చోటు చేసుకొంది. ఎవరికి వారే సరికొత్త విధానంతో కొత్త ఏడాదికి వెల్‌కమ్ చెబుతూ సంబురాలు చేసుకున్నారు. కేక్ కట్‌చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. శుభాకాంక్షలు చెప్పకుంటూ అలైబలై చేసుకున్నారు. రోడ్లపై రైరై అంటూ బైక్‌లపై షికార్లు కొడుతూ ఉత్సాహంగా గడిపారు. హుషారెక్కించే పాటలతో స్టెప్పలేస్తూ.. జోష్ నింపారు."

- విద్యుత్ కాంతులతో జిగేల్‌మన్న జిల్లాలు
- వాడవాడలా యువత కేరింతలు, టపాసుల మోత
- కళకళలాడిన దుకాణ సముదాయాలు
- మందుబాబులతో కిటకిటలాడిన మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు
- అర్ధరాత్రి పొద్దుపోయే వరకు రస్తాల్లో వాహనాల రద్దీ

నల్లగొండ, మనం ప్రతినిధి:

- వివరాలు 2లో..

అందరి సహకారంతోనే అభివృద్ధి పథంలో జిల్లా

- న్యూఇయర్‌లో మరింత ముందుకు తీసుకెళ్లుతాం
- గొర్రెల పంపిణీలో రాష్ట్రంలోనే మొదటి స్థానం
- జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

- వివరాలు 2లో..



జిల్లా కలెక్టర్ కార్యాలయం



మాట్లాడుతున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

సాగర్‌లో యాత్రికుల సందడి

- న్యూఇయర్ సందర్భంగా అధిక సంఖ్యలో రానున్న పర్యాటకులు

- వివరాలు మధ్య పేజీలో..

ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి

అందరూ ఆహ్వానితులే

- టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

- వివరాలు మధ్య పేజీలో..

నయా.. జోష్

చేదు, తీపి, వగరు అనుభవాలను, జ్ఞాపకాలను మిగిల్చి వెళ్లుతున్న 2017కు ఘనంగా వీడ్కోలు పలుకుతూ.....కొత్త ఆశలు.....ఆశయాలతో కళల భవనాలను నిజం చేసుకుంటూ....కొత్త లక్ష్యాలను ఎంచుకుంటూ...... లక్ష్యాలను మార్చుకోదల్చుకుంటూ.......నిండు కొత్త దనాన్ని జీవితంలోకి ఆహ్వానించేందుకు నూతన సంవత్సరానికి జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున వెల్‌కం చెప్పారు. హ్యాపీన్యూఇయర్ అంటూ యువతీ యువకులు కేరింతలు కొడుతూ నూతన జోష్‌తో సంబరాలు, వేడుకలు జరుపుకున్నారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికి అర్ధరాత్రి బాణసంచాలు పెద్ద ఎత్తున పేల్చుతూ హ్యాపీన్యూఇయర్ అంటూ యువతీ యువకులు తమ స్నేహితులు, బంధువులకు ఫోన్లు చేసి న్యూఇయర్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గతంలో న్యూఇయర్ శుభాకాంక్షలు గ్రీటింగ్స్ ద్వారా తెలిపేవారు. ప్రస్తుతం సెల్‌ఫోన్, సోషల్‌మీడియాలో న్యూఇయర్ విషస్ తెలుపుకుంటూ మెసెజ్‌లు పెడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా హ్యాపీన్యూఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎన్నో ఆశలతో 2018 కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విందులు, వినోదాలు జరుపుకున్నారు. ఈ సారి పోలీసుల నిఘా, నిబంధనలు పెరగడంతో కాలనీల్లో, కొన్ని కుటుంబాలు కలిసి సకుటుంబ సపరివారంగా వేడుకలను చేసుకున్నారు. ఇక జిల్లాలో మద్యం అమ్మకాలు రికార్డు స్థాయిలో జరిగాయి. మద్యం ప్రియులను దృష్టిలో ఉంచుకొని ఎక్సైజ్ శాఖ ఈ సంవత్సరం మద్యం దుకాణాలను అర్ధరాత్రి వరకు తెరిచే ఉంచారు. నూతన సంవత్సర వేడుకల్లో మద్యం విక్రయాల క్రేజ్ విపరీతంగా పెరిగింది. అదేవిధంగా కేకులు, స్వీట్లు విపరీతంగా అమ్ముడుపోయాయి. పెద్ద పెద్ద హోటల్‌లో బిర్యానీ పాయింట్లన్ని కళకలలాడాయి. నూతన సంవత్సరానికి స్వాగతం పలకడానికి వయోబేధం లేకుండా అందరు న్యూఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు. ఫ్యామిలీలతో కలిసి విందులు, వినోదాలు జరుపుకోవడం విశేషంగా చెప్పుకోవచ్చు. ఇంట్లో వీలుకాని యువకులు రహదారులపై ఇతర ప్రాంతాలలో సంబురాలు అర్ధరాతిర వరకు జరుపుకున్నారు. ఫుడ్ బిజినెస్ దాదాపు రూ.60 లక్షల వరకు జిల్లాలో జరిగి ఉంటాయని అంచనాలు. ఇక పోలీసులు కూడ నూతన సంవత్సర వేడుకల్లో శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా విస్తృతంగా తనిఖీలు, డ్రంకే అండ్ డ్రైవ్ చేపట్టారు. జిల్లాలోని పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సరం ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురు చూసిన వారికి 2018 సంవత్సరం రానే వచ్చింది.

అందరి సహకారంతోనే

అభివృద్ధి పథంలో జిల్లా

నల్లగొండ/మనం ప్రతినిధి: ప్రభుత్వ పథకాలతో నూతన సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ ఆదివారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు అధికారుల, మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల సూచనలు, సలహాలతో ముందుకు సాగామని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో పేదలకు ప్రభుత్వం 7165 డబల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించేందుకు నిధులు కేటాయించగా ఇప్పటి వరకు 948 గృహాలు పూర్తి కావచ్చాయన్నారు. నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ నియోజక వర్గాల్లో డబల్ బెడ్‌రూం పనులు జరుగుతున్నాయని తెలిపారు. గొర్రె యూనిట్ల పంపిణీలో నల్లగొండ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. 135 కోట్ల రూపాయలతో 12300 యూనిట్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. జిల్లాలో రిసైకిలింగ్ అవుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని వెంటనే లబ్దిదారులతో సమావేశం ఏర్పాటు చేసి ఏలాంటి అక్రమాలు జరుగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అదేవిధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాలోని చిట్యాల మండలంలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. జిల్లాలో 200 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యం కాగా 1.78 కోట్ల మొక్కలు ప్రజ భాగస్వామ్యంతో నాటామన్నారు. మున్సిపాల్టీలు అమృత్ తాగునీటి పథకం కింద నల్లగొండ మున్సిపాల్టీకి రూ. 116 కోట్లు, మిర్యాలగూడ రూ.44 కోట్లు, దేవరకొండ నగర పంచాయతీ రూ.42.5 కోట్లు మంజూరయ్యాయని మున్సిపాల్టీలో పనులను వేగవంతంగా చేపట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా అక్కంపల్లి, ఉదయసముద్రం లాంటి పనులను వేగవంతంగా చేయాలని ఏజెన్సీలను హెచ్చరించినట్లు తెలిపారు. జిల్లాలో 2015లో పంట నష్టపోయిన 98వేల రైతులు ప్రయోజనం పొందారని రూ.39 కోట్ల ఇన్‌పుట్ సబ్సీడీ మంజూరైందన్నారు. 226 గుడుంబా కుటుంబాలకు 4.52 కోట్ల రూపాయలను వెచ్చించినట్లు పేర్కొన్నారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో జిల్లాలో 4.85 లక్షల బతుకమ్మ చీరలను పంపిణీ చేశామన్నారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, దీంతో దేవరకొండ, మునుగోడు, నకిరేకల్, నల్లగొండ జిల్లాల్లో సాగు, తాగునీరు ఇబ్బంది తీరుతుందన్నారు. ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఈనెల చివరి వరకు పూర్తవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్పోరేట్ స్థాయిలో మోడల్ అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేయాలని 50 వేల నిధులు కేటాయించామన్నారు. మన ఇంటిలక్ష్మీ పథకానికి స్కోచ్ అవార్డు జాతీయస్థాయిలో వచ్చిందన్నారు. అదేవిధంగా జిల్లాలో తల్లీ, బిడ్డ ఆరోగ్య పథకం రాష్ట్రస్థాయి స్కోచ్ అవార్డు వచ్చిందన్నారు. ఆసరా పింఛన్ల పథకం ద్వారా 6,661 మంది ఒంటరి మహిళలకు పింఛన్లు అందజేస్తున్నామన్నారు. జిల్లాలో దొండ, నిమ్మ, బత్తాయి మార్కెట్ త్వరలో ప్రారంభం కాబోతున్నాయన్నారు. ఇప్పటికే పట్టణంలో 70 లక్షల వ్యయంతో రైతు బజార్‌ను నిర్మించామన్నారు. నూతన హాస్పటల్ భవనాన్ని మంత్రుల చేతుల మీదుగా రూ.20 కోట్లతో ఎంసిహెచ్ బ్లాక్, రూ.32 లక్షలతో ఐసియు, రూ.6.6 కోట్లతో అధనపు భవనం, తదితర వాటిని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కేసీఆర్ కిట్ వచ్చిన తర్వాత ప్రసవాలు పెరిగాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఫ్లోరైడ్ నిర్మూలనకు పలు చర్యలు చేపట్టామని అందుకే జిల్లాలో ఒక్క కొత్త ఫ్లోరైడ్ కేసు నమోదు కాలేదన్నారు. మిషన్ భగీరథ ద్వార ప్రతి గ్రామానికి నీరు అందించే విధంగా పనులు జరుగుతున్నాయన్నారు. జాయింట్ కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో భూరికార్డుల ప్రక్షాళన వేగవంతంగా పూర్తిచేశామని అందుకు విఆర్ఎ, తహసీల్దార్, ఆర్డీఓ వరకు కష్టపడి రికార్డుల ప్రక్షాళన జిల్లాలో 94.43 శాతం పూర్తి చేశామన్నారు. మరో 7700 ఎకరాలు సర్వే చేయాల్సి ఉందన్నారు. ఇందులో 96 వేల 76 ఎకరాల భూమిని పార్ట్-బిలో పెట్టామన్నారు. అసైనెడ్, ఫారెస్టు భూములను కూడ సర్వే చేయాల్సి ఉందని ఈ సంవత్సరం చివరి వరకు భూరికార్డుల ప్రక్షాళన పూర్తి చేస్తామన్నారు. 563 గ్రామాలు సర్వే చేశామని, నాగార్జునసాగర్ నియోజక వర్గంలోని పెద్దవూర మండలంలోని సుంకిశాల, నందికొండ, విజయపురి ప్రాంతాలలో మాత్రం కొన్ని భూములను సర్వే చేయాల్సి ఉందన్నారు. అసైనెడ్‌లో ఉన్న 8884 ఎకరాల భూమిని అర్హులైన వారికి తిరిగి అందజేస్తామన్నారు. రెవిన్యూ సిబ్బంది అందరి సహకారంతో రికార్డుల భూప్రక్షాళనను వేగవంతంగా కృషి చేశామని జిల్లా ప్రజలందరికి ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

హుజూర్‌నగర్‌ను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుతాం

- హుజూర్‌నగర్‌ను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుతాం
- మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు
- అన్ని వార్డులలో మౌలిక వసతుల కల్పన
- స్వచ్ఛభారత్, హరితహారం, అంశాలపై ప్రజలకు అవగాహన
- అభివృద్ధిలో ప్రజలు, కౌన్సిలర్ల సహకారం
- మనం న్యూస్‌తో చైర్మన్ దొంతగాని శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ దొంతగాని శ్రీనివాస్

హుజూర్‌నగర్, డిశంబరు 31 మనంన్యూస్: రాజకీయ పదవులు అధికారం, అలంకారం కోసం కాకుండా ప్రజల సమస్యలను పరిష్కరిస్తేనే నిజమైన నాయకుడనే సిద్ధాంతాన్ని నమ్మి ఆచరణలో అమలు చేస్తున్న ప్రజల నాయకుడు నగర పంచాయతీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్. అభివృద్ధి కోసం ఆరాటపడుతూ కౌన్సిలర్‌గా, వైస్ చైర్మన్‌గా, చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న చైర్మన్ శ్రీనివాస్ ఆదివారం మనంన్యూస్‌తో మాట్లాడారు. నగర పంచాయతీ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ నగర పంచాయతీని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, తాగునీటి వసతి, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, ఎల్ఈడీ వీధిలైట్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతూ ప్రజలు, సహచర కౌన్సిలర్ల సహకారంతో హుజూర్‌నగర్‌ను అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నాము అన్నారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత, ఇంటింటి చెత్త సేకరణ, హరితహారం స్వచ్ఛభారత్, బహిరంగ మలవిసర్జన తదితర అంశాలపై వార్డులలోని ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతిరోజు ఉదయం వేళల్లో సిబ్బంది, కౌన్సిలర్ల సహకారంతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛసర్వేక్షన్ - 2018 కార్యక్రమంలో హుజూర్‌నగర్ పట్టణం స్వచ్ఛ పట్టణంగా గుర్తింపు పొందేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

రక్తదానం చేస్తే

ప్రాణదానం చేసినటే: నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ మనం న్యూస్: మిర్యాలగూడ మండలం టీక్యాతండాకు చెందిన గర్భిణి దారావత్ పద్మకు అత్యవసర పరిస్థితుల్లో అరుదైన ఎబి గ్రూపు రక్తం కావలసి ఉండగా విషయం తెలుసుకున్న ఎన్.బి.ఆర్. ఫౌండేషన్ చెర్మన్ నల్లమోతు సిద్ధార్థ ఆధ్వర్యంలో పట్టణ వాటి ఎస్.కె. సోహెల్ బాధితురాలికి రక్త దానం చేశారు. ఈసందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ రక్తదానం చేస్తే ప్రాణదనం చేసినట్లేనని ఇప్పటి వరకు తమ ఫౌండేషన్ తరుపున 80మంది రక్తం ఇవ్వడం జరిగిందని చెప్పారు.భవిషత్‌లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తిరుమలగిరి వజ్రం, తిరంశెట్టి కోటేష్, కుమ్మరి శ్రీకాంత్, కోలనాగరాజు, శంభు, బాలకృష్ణ, రాంబాబు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మెడిటేషన్ తరగతులు

నల్లగొండ టౌన్, డిసెంబర్ 31 మనం న్యూస్: మానసిక ఒత్తిడిని అధిగమించడానికి నేటినుండి పద్మజ్యోతి కాంప్లెక్స్‌లో హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మెడిటేషన్ శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు ఆ సెంటర్ నిర్వాహకులు బిక్షం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 1,2,3 తేదిలలో ఈ మెడిటేషన్ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వివరాల కోసం 8520856527 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

టీఆర్ఎస్వీ నియోజకవర్గ కోశాధికారిగా శివ గౌడ్


రామన్నపేట, డిసెంబర్ 31 మనంన్యూస్:టీఆర్ఎస్వీ నియోజకవర్గ కోశాధికారిగా మల్లం శివ గౌడ్‌ను నియమిస్తూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నియామక పత్రాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా శివ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు జెట్టి శివ ప్రసాద్, నాయకులు గంగుల వెంకటరెడ్డి, పూల బాలకిషన్, చినపాక రమేష్, గడ్డం ప్రదీప్ కుమార్, ఎటిల్లి పరమేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పూర్వ విద్యార్థుల సహకారం అభినందనీయం

మిర్యాలగూడ/ మనం న్యూస్: మిర్యాలగూడ గ్రంథాలయానికి పూర్వవిద్యార్థులు సహకారం అదించడం అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చెర్మన్ రేఖల భద్రాద్రి అన్నారు. ఆదివారం స్థానిక ఎన్ఎస్పి క్యాంపులోని మేరెడ్డి రాంచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వవిద్యార్థులు పోటీ పరీక్షల అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు వ్యక్తి జీవితాన్ని వివేకవంతం చేస్తాయని, గ్రంథాలయ అభివృద్ధికి దాతలు సహకారం అధించడం సంతోషకరం అన్నారు. ప్రభుత్వం కూడా జిల్లాలోని అన్ని గ్రంథాలయాలకు వివిధ రకాల పుస్తకాలతో పాటు, పోటీ పరీక్షల పస్తకాలను కూడా సమకూరుస్తుందని చెప్పారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కోల సైదులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సీతారామశర్మ, కోశాధికారి వీరబ్రహ్మాచారి, గ్రంథాలయ అభివృద్ధి చెర్మన్ నర్సింహ్మారావు, మిర్యాలగూడ గ్రంథాలయ అధికారి చంద్రకళ, సంఘం సభ్యులు కన్నెగంటి బ్రహ్మంబాబు, రాంమూర్తి, జితేందర్ రెడ్డి, కంచర్ల శ్రీనివాసరెడ్డి, అంజనేయులు, మోహన్, స్టడీసర్కిల్ కన్వీనర్ కస్తూరి ప్రభాకర్, కార్టూనిస్టు వడెపల్లి వెంకటేశ్వర్లు, పద్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర అవార్డు పొందిన కోలసైదులును సన్మానించారు.


గ్రంథాలయానికి పుస్తకాలు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

నూతన సంవత్సరం సందర్భంగా మాంసానికి ధర పెంచి విక్రయించిన వ్యాపారులు



మిర్యాలగూడ / మనం న్యూస్: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ఆదివారం మాంస విక్రయ వ్యాపారులు మాంసం ధరం పెంచి విక్రయించారు. సాధరణంగా ప్రతి సంవత్సరం ' దసరా పండుగ ' నుంచి మాంసం ధరలు పెంచి విక్రయించే వారు. అయితే ఈ మారు మాత్రం నూతన సంవత్సరవేడుకలు, ఆదివారం ఒకే రోజు రావడంతో మాంసం ప్రియులు ఎక్కువ సంఖ్యలో దుకాణాల ముందు ఎగబడడంతో కిలో మాంసంకు 20రూపాయల చొప్పున పెంచి విక్రయించారు. ఇదేమిటని అడిగిన వారిని, ఈ రోజు నుంచి ధరలు పెరిగాయని తెలిపారు. ఇప్పటికే మిర్యాలగూడ పట్టణంలో ఎక్కడ లేని విధంగా కిలో మాసం 480 రూపాయలకు విక్రయిస్తుండగా మరో ఇరువై రూపాయలు పెంచి 500 రూపాయలకు కిలో చొప్పున విక్రయించారు. వాస్తవానికి పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండానే సాగర్ రోడ్డు, నల్లగొండ రోడ్డు, ఖమ్మంకోదాడ రోడ్లలో రోడ్ల మీదనే ఎక్కువ సంఖ్యలో యాటలను, మేకపోతులను కోసి విక్రయిస్తున్నారు. మాంసం విక్రయ దారులు మున్సిపల్ అధికారుల అనుమతులు తీసుకొని విక్రయించాల్సి ఉన్నటికి అమతులు లేకుండానే విక్రయించడం. ఎవరికి వారే ధరలు నిర్ణయించుకొని సంవత్సరానికి ఒకటికి రెండు మార్లు తమ ఇష్టాను సారంగా ధరలు పెంచి విక్రయిస్తుండటంలో మాంసం ప్రియులు తీవ్రంగా నష్ట పోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాంసం విక్రయ ధరలను ప్రకటించాలని పలువురు కోరుతున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు


సంతాపం వ్యక్తం చేస్తున్న స్కైలాబ్ నాయక్

అడవి దేవుల పల్లి, డిశంబర్ 31, మనం న్యూస్: అడవి దేవులపల్లి మండల కేంద్రానికి చెందిన శ్రీరాం రమేష్ శనివారం చింతపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆదివారం రమేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళ్లుఅర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ నాయక్, ఎం.పి.పి కూరాకుల మంగమ్మ, కాంగ్రెస్ నాయకుడు పొదిల శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు, చింతపల్లి,దామరచర్ల ఎం.ఇ.వోలు తదితరలు ఉన్నారు.

తెలంగాణ జాగృతి విస్తృత స్థాయి సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న నల్లమోతు సిద్దార్థ

మిర్యాలగూడ/ మనం న్యూస్: తెలంగాణ జాగృతి సంస్థ మిర్యాలగూడ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఆదివారం స్థానిక రహదారులు,భవనముల శాఖ అతిథిగృహంలో సంస్థ కన్వీనర్ గుమ్మడవెల్లి వేణు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా జాగృతి రాష్ట్ర కన్వీనర్ విక్రంత్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు భాసర్‌రావు తనయుడు నల్లమోతు సిద్దార్థ విచ్చేసి మాట్లాడారు. జాగృతి సంస్థ సభ్యులు తమ దృష్టికి తీసుక వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువు మాట్లాడుతూ జాగృతి సంస్థలో పని చేసే సభ్యులకు విద్య, వెద్య, ఆరోగ్య, రాజకీయ రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు హనుమాన్ సింగ్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు ఎలుగుబెల్లి నాగరాజు, మహిళా జిల్లా కోకన్వీనర్ రజని, ఇస్మాయిల్, శివరాజ్, ప్రసాద్, గోవర్ధన్, నరహరి, పద్మావతి, విజయలక్ష్మి, కల్పన, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెషనల్ కొరియర్ క్యాలండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంఎల్ఏ జూలకంటి

మిర్యాలగూడ టౌన్,డిశంబర్ 31, మనం న్యూస్: కొరియర్ రంగంలోనే ప్రొఫెషనల్ కొరియర్ సంస్థ దేశంలోనే అగ్రగామిగా ఉందని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సంస్థ ఆదివారుం 31 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ముద్రించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి రోజు దేశవ్యాప్తంగా అన్ని రకాల సేవలు అందించడంలో సంస్థ ముందుందని తెలిపారు. కార్యక్రమంలో జెఎసి కన్వీనర్ నాళ్ల అంజయ్య, గిరి, రవీందర్, వెంకట్ సైదులు, వివేక్, సంతోష్, శ్రీను, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహిస్తాం

రుద్రూర్, మనంన్యూస్ : మంచి ప్రతిభ చూపే విద్యార్థులను కళాశాల తరుపున ప్రోత్సహిస్తామని బోధన్ సెయింట్ థామస్ డీఏడ్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌కుమార్‌రోడే అన్నారు. వర్ని మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్‌కు శనివారం ట్రైనీ టీచర్స్ తరపున గోడ పత్రికను బహుకరించారు. ట్రైనీ టీచర్స్ 20 రోజుల పాటు పాఠశాలలో బోధన చేశారు. ఈ సందర్భంగా వారికి సంలహాలు, సూచనలు అందచేసిన ఉపాధ్యాయ బృందానికి అయన కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ట్రైనీ టీచర్స్ పాల్గొన్నారు.

రైతులకు 1 బీ పత్రాల పంపిణీ

రుద్రూర్, మనంన్యూస్ : కోటగిరి మండలంలోని సోంపూర్ , గన్నారం, సుద్దులం, యాద్గార్‌పూర్ గ్రామాల్లో రైతులకు శనివారం భూరికార్డులు ప్రక్షాళన సర్వేకు సంబందించిన గ్రామసభ నిర్వహించా రు. ఈ సందర్భంగా తహసిల్దార్ విఠల్ మాట్లాడుతూ రైతులకు సర్వే కు సంబందించిన వివరాలను తెలియజేశారు. అనంతరం భూరికా ర్డులకు సంబందించిన ఐ బీ పత్రాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ కృష్ణదత్తు, రైతులు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

బడాపహడ్ దర్గా దర్శించుకున్న భక్తులు

రుద్రూర్, మనంన్యూస్ : వర్ని మండలంలోని బడాపహడ్ దర్గాను ఆదివారం వివిధ ప్రాంతాలనుండి గ్రామాలనుండి భక్తులు దర్గాను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కందూర్‌లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి సమాజంలో శుభాకాంక్షలకు ఫ్లెక్సీల ప్రాధాన్యత

చౌటుప్పల్, డిసెంబర్ 31 మనంన్యూస్: ఫ్లెక్సీ...ఫ్లెక్సీ.... ఫ్లెక్సీ.... నేటి సమాజంలో ప్రతి విషయంలోను ఫ్లెక్సీల ప్రాధాన్యత పెరిగింది. పుట్టిన రోజులు, పెళ్లి రోజులు, శుభ, అశుభకార్యాలకు అన్నింటికి ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసుకునేందుకు ప్రజాప్రతినిధులకు, యువజన సంఘాల నాయకులు ఫ్లెక్సీలను విరివిగా వాడుతున్నారు. ఇలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ద్వారా తాము అటు ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుకునేందుకు, ఇటు తమ వ్యక్తిగత ప్రచారాలకు ఎంతగానో ఉపయోగపడుతు న్నాయి. కాని కొని సందర్భాల్లో ఇవే ఫ్లెక్సీలు వివాదాలకు తెరలేపుతున్నాయి. రాజకీయ నాయకుల మధ్య ఉన్న వర్గపోరును బయట పెడుతున్నాయి. ఒక వర్గానికి చెందిన నాయకుని ఫ్లెక్సీలను మరో వర్గానికి చెందిన కార్యకర్తలు తీసివేయడమో లేదా చింపడమో లాంటి సంఘటనలను చోటు చేసుకోవడం మనం చూస్తూనే ఉన్నాం. కాగా కొన్ని సందర్భాల్లో ప్రాముఖ్యతను మరిచి ప్రజాప్రతినిధులు ఫ్లెక్సీల ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రపంచ తెలుగు మహాసభలు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ సభల పై ప్రత్యేక దృష్టి కేంద్రికరించి విజయవంతం చేశారు. ఇక్కడే స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పొరపాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తెలుగు మహాసభలకు ఎక్కడ కూడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయలేదు. ఆంగ్ల సంవత్సరం భారతీయ సంస్కృతి కాదని, నూతన సంవత్సర వేడుకలను బహిష్క రించాలని ఓ వెప్పు సోషల్ మీడియాలో సందేశాలు వెలువడుతుంటే మరో వెప్పు ప్రజాప్రతి నిధులు ఎంతో ఆర్బాటంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంలో ప్రజలకు ఎటువంటి అభ్యంతరాలు లేనప్పటికి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలుగు మహాసభలకు ఎక్కడ కూడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నాయకులు, ప్రజాప్రతినిధులు తమ వ్యక్తిగత ప్రచారాలకే కాకుండ ప్రభుత్వాలు చేపట్టే ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలకు సైతం ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.


నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వెలిసిన ఫ్లెక్సీ

నిరుపయోగంగా పోస్టుమార్టం గది

నడిగూడెం,డిసెంబర్ 31 మనంన్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పుత్రిలో పోస్టుమార్టం గది నిరుపయోగంగా ఉంది. చుట్టు పిచ్చి మొక్కలతో దర్శినమిస్తుంది. సుమారు 20 గ్రామాల నుండి నిత్యం ప్రజలు వంద నుండి 150 వరకు రోగులు వస్తుంటారు.ఏదైనా ప్రమాదం జరిగి చనిపోతే పోస్టుమార్టం చేయటానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోదాడ ఆస్పుత్రికి తీసుకవెళ్లి పోస్టుమార్టం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అన్ని వసతులు ఉన్నా ప్రజలకు పోస్టుమార్టం గది అందుబాటులో లేకపోవటంతో అనేకమంది దూరప్రాంతాలకి తీసుకవెళ్లి మృతిచెందిన వారిని పోస్టుమార్టం చేయాల్సిన పరిస్థితి ఉన్నా స్థానిక అధికారులుపట్టించుకోకపోవటంతో గది చుట్టూ పిచ్చి మొక్కలతో దాపరించింది. హాస్పటల్ లేక చుట్టు పక్కల ఉన్న ప్రజలు ఇబ్బంది పడకూడదని ఆస్పుత్రి ప్రాంగ ణాన్ని దానంగా ఇస్తే ప్రజలు పూర్వపు రోజులో (గతంలో)హుజుర్‌నగర్, కోదాడ, మునగాల,చిలుకూరు నుండి అనేక మంది ప్రజలు ఇక్కడికి వస్తూ పోయేవారు. ప్రభుత్వ ఆస్పుత్రికి ఎక్కువ నిధులు కేటాయించి ఎక్స్ రే,ల్యాబ్ టెక్నికల్ ఆర్థోపె డిక్ డాక్టర్లను అందుబాటులో ఉంచాలని కోరా రు.డాక్టర్లను సమకూరిస్తే దూరపు ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండదని స్థానిక మండల ప్రజలు వేడుకుంటున్నారు.ఇప్పటికైనా వైద్య ఆరోగ్య శాఖ వారు అధిక నిధులు కేటాయించి, ఆస్పుత్రి అభివృద్ధి తోడ్పడాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.


పోస్టుమార్టం గది చుట్టూ పిచ్చి మొక్కలు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం


గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

చౌటుప్పల్, డిసెంబర్ 31 మనంన్యూస్: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని ఆదివారం పోలీసులు గుర్తించిన సంఘటన చౌటుప్పల్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జిల్లేడుచెల్క గ్రామం వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గ్రామస్థులు గుర్తించారు. విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని ఏసీపీ శ్రీరామోజు రమేష్, సీఐ నవీన్ కుమార్‌లు పరిశీలించారు. కేసు వివరాలను త్వరలో వెల్లడిస్తామని సీఐ నవీన్ కుమార్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజలకోసం పనిచేసేది కమ్యునిష్టులు

కోదాడ,డిసెంబర్ 31 మనంన్యూస్ : నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసే వ్యక్తులు మరణిస్తే వారు ప్రజల యొక్క మనస్సులో చిరస్థాయిగా నిలిచి పోతారని,ప్రజల కోసం పని చేసే నిజమైన కమ్యుని ష్టులని కుక్కడపు ప్రసాద్ పేర్కొన్నారు.ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో సిపియం మాజీ పట్టణ కార్యదర్శి కర్ణకోటి శివాజి రెండవ వర్ధంతి సభను నిర్వహించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి మిట్టగణుపుల ము త్యాలు మాట్లాడుతూ కోదాడ పట్టణంలో సిపి యం పార్టీ నిర్మాణం చేయటంలో ప్రముఖపాత్ర వహించి, పార్టీని బలోపేతం చేసి,కృషిచేశారని ఆయన తెలిపారు.ప్రజా సమస్యలపై నిర్వహించిన ఉద్యమాలలో అలుపెరగని పోరాటం చేసి,ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప వ్యక్తి అని నిలిచిపోయారు.శివాజి కుటుంబాని సిపియం పార్టీ ప్రగాడ,సానుబూతి ప్రగాడ సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ బీమయ్య,ఆర్.లక్ష్మమ్మ,దాసరి శ్రీనివాస్,కే నవీన్, కె వెంకన్న వీరబాబు,దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.


శివాజి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న సిపియం నాయకులు

జిల్లా చెస్ ఛాంపియన్‌గా ఉత్తం నరేష్

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్ః ఈరోజు స్థానిక రామన్ కాన్వెన్ట్ స్కూల్‌లో జరిగిన అండర్-15 బాలల చెస్‌పోటీల్లో కోదాడకు చెందిన ఉత్తం నరేష్ ఛాంపియన్ ఛీప్ సాధించా రు. జిల్లా చెస్ అసోసియేషన్, రూపా టైప్ వారి ఆధ్వర్యంలో జరిగిన పోటీకి విజేతలకు అసోసి యేషన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ చెస్ మేధస్సును పెంపొందిస్తుందని, ఓపిక అలవాటు అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్‌కుమార్, చంద్రశేఖర్, మురళీ, లింగారెడ్డి, రవి, చిత్ర తదితరులు పాల్గొన్నారు.


ఉత్తం నరేష్‌కు బహుమతులు అందజేస్తున్న పెద్దిరెడ్డి గణేష్

శాస్త్రీయ విద్యావిదానం కోసమే రాజీలేని పోరాటాలు


మహాసభల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

తిరుమలగిరి సాగర్ డిసెంబర్ 31, మనం న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల విధ్యా విధనాల వ్యకరిపై శాస్త్రీయ విధ్యా విధనం కోసం రాజీలేని పోరాటాలు విద్యార్థి సంఘాలు నిర్వహి స్తుందని ఎఐఎస్‌ఎఫ్ రాగార్జున సాగర్ డివిజన్ అధ్యక్షుడు రమావత్ శోభన్ బాబు అన్నారు. శనివారం తిరుమలగిరిలో బీసీ బాలుర వసతి గృహంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కారిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అవలంబిస్తున్న విధ్యార్థి వ్యతిరేక విదానాలను ఎండగ డుతూ విధ్యార్థుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న సంఘం ఎఐఎస్‌ఎఫ్ అని తెలిపారు. రాష్ట్రంలో విధ్యా విధానం పూర్తిగా కుంటుబడిదన్నారు. విధ్యారంగాని ప్రాధాన్యం ఇవ్వకుండా సంక్షేమ పథకాలతో నిధులను దుర్వినియోగం చేయడం సమ జసం కాదన్నారు. వచ్చే నెల 22న హాలియాలో జరిగే డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ నాయక్, బ్రహ్మారెడ్డి, గోపాల్ చారి, సుమన్, శివ, సెద్దా నాయక్, హాతిరాం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా సభ్యులుగాచౌటుప్పల్ నాయకులు

చౌటుప్పల్, డిసెంబర్ 31 మనంన్యూస్: సీపీఎం నూతన జిల్లా కమిటీ సభ్యులుగా చౌటుప్పల్ మండలానికి చెందిన నాయ కులు ఎన్నికయ్యారు. డిసెంబర్ 28 నుంచి 30 వరకు రాయగిరిలో జరిగిన సీపీఎం జిల్లా మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండలంలోని మందోళ్లగూడెం గ్రామానికి చెంది న బూర్గు కృష్ణారెడ్డి, తుంబాయి గ్రామానికి చెందిన కీసరి నర్సి రెడ్డి, మండల కేంద్రానికి చెందిన ఎండి పాషలను జిల్లా కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేసి ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.


బూర్గు కృష్ణారెడ్డి, ఎండి పాష

జనవరిలో జనంలోకి టీమాస్


మాట్లాడుతున్న పారేపల్లి శేఖర్‌రావు

2018 జనవరిలో జనంలోకి టీమాస్ వెళ్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆరిబండి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీమాస్ తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జనవరి నెలంతా ప్రజల్లోకి వెళ్లి గ్రామాలలో సర్వేలు జరిపి గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల సమస్యలను పరిష్కరించాలని జనవరి 11 ,12 తేదీలలో తహసీల్దార్లకు వినతి పత్రాలు ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, మీనయ్య, మధు, నీలా రాంమ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ నెట్‌బాల్ పోటీలకు ముని పంపుల విద్యార్థి ఎంపిక

రామన్నపేట, డిసెంబర్ 31 మనం న్యూస్ : మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన రావుల నవీన్ అండర్ 19 నేషనల్ నెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడరు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వర చారి సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్కూరి భిక్షపతి, బూడిద కిరణ్, మహేష్, రావుల మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

రామన్నపేట, డిసెంబర్ 31 మనంన్యూస్ : మండల కేంద్రంలో ప్రతి కుటుంబం వ్యక్తి గత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సర్పంచ్ నకిరేకంటి మొగులయ్య పలు వార్డుల్లో తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం రూ. 12వేలు అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకారపు మధుబాబు, ఉప సర్పంచ్‌కూనూరు కృష్ణ, సుభద్ర జ్యోతి, భీంపాక కరుణ, చెరుకు సత్యనారాయణ, నకిరేకంటి రాము, కొమ్ము రామస్వామి, చిన్నకాప ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన అగ్నిమాపక వాహనాన్ని మంజూరు చేయాలి

రామన్నపేట, డిసెంబర్ 31 మనంన్యూస్ : మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్‌లో ఉన్న పాత వాహనాన్ని తొలగించి నూతన అగ్ని మాపక వాహనాన్ని మంజూరు చేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వనం చంద్రశేఖర్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జమీరుద్దీన్‌లు ఫైర్ స్టేషన్ అధికారికి ఎండి అన్వర్‌కు వినతిపత్రం అందజేశారు. కేంద్రంలోని పాత అగ్ని మాపక వాహనం సరిగ్గా లేకపోవడంతో సంఘటనలు జరిగినపుడు వాహనం సమయానికి చేరుకోక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, ఏజాజ్, మోహన్, సాయి, రాజేంద్ర ప్రసాద్, జానీ తదితరులు పాల్గొన్నారు.

అనాథ విద్యార్థుల నడుమ
నూతన సంవత్సర వేడుకలు

నాగారం, డిసెంబర్31మనం న్యూస్ : మండల పరిధిలోని ఈటూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం అనాథ విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయుడు పసుపులేటి రఘు పాఠశాలలోని తల్లీదండ్రులు లేని అనాథ పిల్లలు అనాథలమని భావించకుండా పట్టుదలతో చదివి ఉన్నత ఆశయాలతో గొప్పస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు లేని విద్యార్థులను అందు అక్కువ చేర్చుకొని ఆదరిస్తే వారు విద్యావంతులవుతారని అన్నారు. అనంతరం విద్యార్థులు ఒకరికొరకు ఊతన శుభాకాంక్షలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు అఖిల్, మౌనిక, హరిచందన, పూజ, మహేశ్వరి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న ఉపాధ్యాయులు

కామ్రేడ్ యారాల వీరారెడ్డి ఆశయ సాధనకు
ప్రతి ఒక్కరు కృషి చేయాలి



నివాళులర్పిస్తున్న నాయకులు

నాగారం, డిసెంబర్31మనం న్యూస్ : కామ్రేడ్ యారాల వీరారెడ్డి ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో యారాల వీరారెడ్డి 36వ వర్ధంతి సందర్భంగా స్థూపం వద్ద జెండాను ఆవిష్కరించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధమానుకోట గ్రామానికి చెందిన యారాల వీరారెడ్డి విద్యార్థి దశ నుంచి పీడీఎస్‌యూలో పనిచేస్తూ పీడిత, తాడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ కార్యదర్శి బొడ్డు శంకర్, ఐఏకేఎంఎస్ నాయకులు దాసరి శ్రీను, కుసుకుంట్ల సైదులు, జాజుల సామేలు, కందుకూరి కొండయ్య, ఆరుణోదయ నాయకులు సంజీవ, ఎస్‌కె కరీం, ఎస్‌కె. సయ్యద్, యానాల జానయ్య, బుర్రి శ్రీను, సతీష్, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుంటుంబానికి ఆర్థిక సహాయం

నాగారం, డిసెంబర్31మనం న్యూస్ మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన మల్లెపాక శివమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది. ఈసందర్భంగా ఆదివారం టీఆర్ఎస్‌పార్టీ మండల నాయకుడు పోదిల రమేష్‌గౌడ్ మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ. 3116 ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో టీఆర్ఎస్, టీఆర్ఎస్వీ నాయకులు ఉమేష్‌గౌడ్, మల్లేపాక కృష్ణ, కమటం రాకేష్, పరుశురాములు, సతీష్, శ్రీను, గోపి, నరేష్, గణేష్, వెంకన్న తదితరులు ఉన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

తెలంగాణ బీసీ సంఘం యువజన సంఘం మండల
అధ్యక్షుడిగా అంబటి సమ్మయ్యగౌడ్



అంబటి సమ్మయ్యగౌడ్‌కు వినతి పత్రం అందజేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

అడ్డగూడూరు డిసెంబర్ 31, మనంన్యూస్ : తెలంగాణ బిసి సంఘం యువజన సంఘం మండల అధ్యక్షులుగా అంబటి సమ్మయ్యగౌడ్‌ను నియమిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఇదివారం రోజున ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం అధ్యక్షులుగా అంబటి సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పానుగంటి విజయ్‌గౌడ్,అంబటి నరేష్‌గౌడ్,నసుబోతు యాదగిరి,భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల వివాహ ప్రోత్సాహకము రూ.50వేల నుండి రూ.1లక్ష వరకు పెంచడం పట్ల ఆదివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సిఎం కెసిఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డిల చిత్రపటాలకు తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా షేక్ నయీమ్ మాట్లాడుతూ గతంలో ఏప్రభుత్వం కూడా దివ్యాంగులను పట్టించుకోలేదన్నారు. బంగారు తెలంగాణ సాధనలో దివ్యాంగులను కూడా భాగస్వామ్యం చేసి వారి అభివృద్ధికి బాటలువేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొంగల మధు, నేంద్ర మల్లారెడ్డి, పతాని ప్రభాకర్, కరుణాకర్, నాగరాజు, శంకర్, రమేష్, రాజశేఖర్, వెంకన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.

యువత ఉచిత ఉద్యోగ, ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్: అక్షర ఫౌండేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత ఉపాధి శిక్షణ కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పి ప్రకాశ్‌జాదవ్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ఓ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో నిర్వహించే ఉచిత ఉద్యోగ, ఉపాధి శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఈ శిక్షణ పేద, బీద నిరుద్యోగ యువతకు వరం లాటిందన్నారు. ప్రతి ఒక్క నిరుద్యోగ విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి శిక్షణ పూర్తిచేసి ఉద్యోగంలో స్థిరపడాలని కోరారు. అనవసర ఆలోచనలతో కాలయాపన చేసి, వాట్సాప్, ఫేస్‌బుక్‌లతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. సామాజిక సేవలందిస్తున్న అక్షర ఫౌండేషన్‌ను, ఐసిఐసిఐ అకాడమిని అభినందించారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, అధ్యక్ష,కార్యదర్శులు కాకి రాంరెడ్డి, ఉప్పు నాగయ్య, ఐసిఐసిఐ అకాడమి ఫ్యాకల్టీ మురళీకృష్ణ, హేమంతరెడ్డి, రంజిత్‌రెడ్డి, శ్రీకాంత్, బాలాజి, వేణుగోపాల్‌రావు, వెంకన్న, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సురేష్, నిరుద్యోగ యువతి, యువకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

తుంగతుర్తి, డిసెంబర్31మనం న్యూస్ : గ్రామాల అభివృద్దే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి సైదులు అన్నారు. ఆదివారం గొట్టిపర్తి ఆవాసం బాషన్‌బావితండాలో సీసీరోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడారు. ఎన్ఆర్ఈజీఎస్ నుంచి రూ. 10లక్షలు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నిధుల నుంచి మొత్తం రూ. 20లక్షలతో సీసీరోడ్ల పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే తండాలోని అన్ని వీధులకు ప్రభుత్వం ద్వారా నిధులు సమకూర్చి సీసీరోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు దాయం విక్రంరెడ్డి, ఎంపీటీసీ తెడ్డు కృష్ణారావు, తాటికొండ సీతయ్య, సంద వెంకన్న, హరిబాబు, వెంకన్న, యాకయ్య, సైదులు, లింగయ్య, నగేష్, రమేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 1)

మేషం
(అశ్విని, భరణి, కృత్తిక 1)

ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం
(కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిధునం
(మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం
(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య
(ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల
(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం
(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

మకరం
(ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ట 1,2)

కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం
(ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం
(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

తెలుగుభాష చరిత్రను చాటిన ఘనత కేసీఆర్‌దే



సమావేశంలో మాట్లాడుతున్న బండారు నాగరాజు

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్‌: తెలుగుభాష, సంస్కృతిని చాటిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందని ఎస్సి, ఎస్టి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండారు నాగరాజు అన్నారు. ఆదివారం స్థానిక గాంధీ పార్క్‌లో జరిగిన ఎస్సి, ఎస్టీల తెలుగు ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాతృభాషను జీవభాషగా పేర్కొంటూ తల్లిభాషకు పెద్దపీఠ వేద్దామన్న కెసిఆర్ సందేశాన్ని యావత్ తెలుగు ప్రజానికానికి ఈ ఉత్సవాలు చేరవేశాయన్నారు. ప్రపంచ తెలుగు మహాసభలతో సిఎం కెసిఆర్ కవి, రచయిత అని ప్రపంచానికి తెలిసిందన్నారు. గతంలో తెలుగు మహాసభలు అంటే రచయితలు, కవులు కళాకారులు, సాహితి దిగ్గజాలకే పరిమితమయ్యేవరన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో తీసుకున్న చర్యల మూలంగా ప్రపంచ తెలుగు మహాసభలు తెలంగాణలో తెలుగింటి పండుగ వాతావరణాన్ని కలిగించాయన్నారు. ఈ సమావేశంలో పల్లేటి లక్ష్మన్, ఇరుగు నర్సయ్య, శ్రీకాంత్, వెంకటేష్, వీరబాబు, రమేష్, రవి, సతీష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శిగా దాదాబుడే నియామకం

చింతలపాలెం, డిశంబర్31 మనంన్యూస్‌: మండల పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన దాదాబుడేను నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శిగా నియమిస్తూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్ నియామక పత్రాన్ని ఆదివారం అందచేశారు. ఈ సందర్భంగా దాదాబుడే మాట్లాడుతూ కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి, రానున్న 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు నా వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దేవిశెట్టి రాంమ్మూర్తి, ప్రధాన కార్యదర్శి గుజ్జుల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



నియామక పత్రాన్ని అందచేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చింతలపాలెం, డిశంబర్31 మనంన్యూస్‌: మండల కేంద్రంలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యుడు మోర్తాల వెంకటరెడ్డి మాట్లాడుతూ నేడు హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఆత్మీయ సమ్మేళననాన్ని విజయవంతం చేయాలని ఆదివారం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మతిన్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి రాంరెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షుడు తన్నీరు శ్రీను, మండల మైనార్టీ అధ్యక్షుడు చినబాబు, బాల్‌రెడ్డి సైదిరెడ్డి, షేక్ ఖాదర్‌బాబు, షేక్ సలీం, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలి

నల్లగొండ రూరల్, డిసెంబర్ 31 మనం న్యూస్ : నూతన పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకరాజు రాములు, చావా రవిలు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి ఈ సంవత్సరం ఫిబ్రవరిలో గ్రామీణ విద్యా సదస్సును నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సంవత్సరం జూలై నాటికి నూతన పిఆర్‌సి అమలు చేసి ఆరునెలల్లో రిపోర్టు తెప్పించుకొని నూతన పిఆర్‌సిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.రాజ శేఖర్‌రెడ్డి, వై.సైదులు, ఉపాధ్యక్షులు శ్రీనివాసాచారి, కోశాధికారి వెంకటేశం, నాయకులు యాకయ్య, తిరుమలయ్య, రామలింగయ్య పాల్గొన్నారు.

గ్రామ పూజారులకు సాదవులకు జీవన భృతిని కల్పించాలి

తుంగతుర్తి, డిసెంబర్31మనం న్యూస్ : గ్రామ పూజారులకు, సాదువులకు జీవనబృతిని కల్పించాలని పూజారుల సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు శీలం హరిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో జరిగిన బహుజన పూజారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దేవాలయం వద్ద నిష్ఠతో, విశిష్టతతో భక్తితో ఉంటే పూజారులకు , దూప, దీప నెవైద్యాలకు అయ్యే ఖర్చులను ప్రభుత్వం భరించాలని కోరారు. గ్రామ పూజారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. బ్రహ్మణులతో ఉన్న పూజారులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఈసంఘం నాయకురాళ్ళు భద్రమ్మ, విజయ, మల్లేష్, అరుణ, నాగమ్మ, లలిత, వెంకటమ్మ, బిక్షం, వీరమల్లు, యాదయ్య, జయమ్మ, భారతమ్మ, పిచ్చమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్యానాయక్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా కిరణ్

తుంగతుర్తి, డిసెంబర్31మనం న్యూస్ : సూర్యానాయక్ అసోసియేషన్ మండల నూతన కమిటీని ఆదివారం బండారామారం ఆవాసం సూర్యతండాలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లకావత్ కిరణ్, ప్రధాన కార్యదర్శిగా లకావత్ యాకూనాయక్, ఉపాధ్యక్షుడిగా రఘు, జాయింట్ సెక్రటరిగా నరేష్, కోశాధికారిగా సీతరాంనాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో మోతిలాల్, జయచందర్ నాయక్, రాందాసు, సుక్రూ, మోహన్, ముకుందా, బిక్షం, సోములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

తుంగతుర్తి, డిసెంబర్31మనం న్యూస్ : నూతన సంవత్సరంలో వైద్యసిబ్బంది ప్రభుత్వం చేపట్టే సేవాకార్యక్రమాల్లో ముందుండి విజయం సాధించాలని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సామాజికి ఆరోగ్య కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని కేక్‌కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ నూతన సంవతసరంలో సుఖ, సంతోషాలతో ఉంటూ ప్రజలకు సేవలందించాలని ప్రజ్ఞా, వైద్యసిబ్బంది సముద్రాల సూరి, బొమ్మగాని నర్సయ్య, భద్రు, ఉపేంద్ర, స్వాతి, సుజాత, రూప, రజిత, కమల, స్వప్న, ఆశాలు తదితరలు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లే : నల్లమోతు సిద్దార్థ

మిర్యాలగూడ మనం న్యూస్: మిర్యాలగూడ మండలం టీక్యాతండాకు చెందిన గర్భిణి దారావత్ పద్మకు అత్యవసర పరిస్థితుల్లో అరుదైన ఎబి గ్రూపు రక్తం కావలసి ఉండగా విషయం తెలుసుకున్న ఎన్.బి.ఆర్. ఫౌండేషన్ చెర్మన్ నల్లమోతు సిద్దార్థ ఆధ్వర్యంలో పట్టణ వాటి ఎస్.కె. సోహెల్ బాధితురాలికి రక్త దానం చేశారు. ఈసందర్భంగా సిద్దార్థ మాట్లాడుతూ రక్తదానం చేస్తే ప్రాణదనం చేసినట్లేనని ఇప్పటి వరకు తమ ఫౌండేషన్ తరుపున 80మంది రక్తం ఇవ్వడం జరిగిందని చెప్పారు.భవిషత్‌లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తిరుమలగిరి వజ్రం, తిరంశెట్టి కోటేష్, కుమ్మరి శ్రీకాంత్, కోలనాగరాజు, శంభు, బాలకృష్ణ, రాంబాబు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతాం

• టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేనపల్లి వెంకటేశ్వర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర టీఆర్ఎస్ నాయకులు

నాంపల్లి, డిసెంబర్ 31 మనం న్యూస్ : టీఆర్ఎస్ పార్టీలో పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకి వెన్నుదండుగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుతానని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేనపల్లి వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమయం ఆసన్నమైందని, కార్యకర్తలు ఆదైర్యపడవద్దని వారికి అండగా ఉంటూ ఏ సమస్య వచ్చినా చూసుకుంటానని భరోసా ఇచ్చారు. గతంలో పార్టీలో అందరితో ఉండి పార్టీ కోసమే చాయశక్తులా కష్టపడి గెలిపిస్తే స్వార్థం కోసం వారి స్వలాభం కోసం మాటమార్చారన్నారు. ఇప్పటి ఎమ్మెల్యేను కూడ కష్టపడి గెలిపిస్తే ఒంటెద్దు పోకడతో నాయకులు, కార్యకర్తలను మరిచారన్నారు. రానున్న రోజుల్లో గ్రామ గ్రామాన పార్టీని కార్యకర్తలను కాపాడుతానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు గొప్ప వరంగా మారిందన్నారు. గత పాలకుల 60 ఎండ్ల పాలనలో ఏలాంటి అభివృద్ధి చేయలేదని, ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. మునుగోడు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టానని, ఇకనుండి పోరాటం ఆగదన్నారు. ఆనంతరం బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు 30 మంది ఆయన సమక్షంలో టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దండిగ నాగమణి వెంకటయ్య, జిల్లా నాయకులు గిరిబాబు, ఎంపీటీసీలు కలమ్మ సత్యనారాయణ, మాధవి యాదయ్య, శ్రీను, వెంకటయ్య, పాండు, వెంకట్‌రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీచేయాలి

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్ః ప్రభుత్వ శాఖలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తిచేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధానకార్యదర్శి బోయినపల్లి రాము రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఉద్యోగ సాధన పోరాట యాత్ర ఆదివారం సూర్యాపేటకే చేరుకున్న సందర్భంగా స్థానిక 60ఫీట్స్ రోడ్డులో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లి రాము మాట్లాడుతూ కొత్త రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం లక్షలాదిగా నియామకాలు చేయడుతుందని ఆశించి ప్రైవేట్ ఉద్యోగాలు వదిలేసి, కోచింగులు పూర్తిచేసుకొని రేయింబవళ్లు నిరీక్షిస్తున్న లక్షలాది మంది నిరుద్యోగుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ప్రాణాలు అర్పించిన యువకులు నేడు ఉద్యోగాలు రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రైవేట్‌రంగంలో కూడా ఉద్యోగాలు తగ్గిపోతూ నిరుద్యోగ సమస్య నానాటికి పెరిగిపోతుందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏ నాయకుడు గద్దెక్కినా బలమైన విద్యార్థి, యువజన ఉద్యమాల ద్వారా మాత్రమే ఉద్యోగాలు సాధించుకోగలం కాబట్టి ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తిచేయాలని, అందరికి ఉద్యోగాలు కల్పించాలని, అంతవరకు నిరుద్యోగ భృతి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి విజయ్‌కుమార్, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్య, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి ఎం. సందీప్, నర్సింహ్మారావు, రాము, మధు, శ్రీకాంత్, నాగరాజు, కిరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి వేనపల్లి చేయూత



రాధకృష్ణకు ఆర్థిక సహాయం చేస్తున్న వేనపల్లి

నాంపల్లి, డిసెంబర్ 31 మనం న్యూస్ : మండల కేంద్రానికి చెందిన పత్రికా విలేకరి పిల్లలమర్రి రాధకృష్ణ గత కొన్ని రోజులుగా కిడ్నీ వ్యాధి సమస్యతో ఆనారోగ్యంతో బాధపడుతున్నందున ఆయన కుటంబాన్ని ప్రభుత్వం తరుపున చేయూతనిచ్చి ఆదుకుంటామని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేనపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాధకృష్ణను పరామర్శించారు. మండలంపై వార్తలు రాయండంలో మంచి పట్టున్న వ్యక్తి అని పిలిచిన వెంటనే స్పందించి వార్తలు రాస్తారన్నారు. చిన్న వయస్సులో అతనికి ఇలాంటి పెద్ద సమస్య రావడం తనను కలిచివేసిందన్నారు. ప్రభుత్వం తరుపున జర్నలిస్టుల సంఘం కిడ్నీ మార్పిడి కోసం ప్రయత్నం చేసి ఆతనిని అన్ని విదాల ఆదుకుంటానన్నారు. ఆనంతరం ఆయనకు ఆర్థిక సహాయం 10 వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దండిగ నాగమణి వెంకటయ్య, నాయకులు సిహెచ్ గిరిబాబు, రాంబాబు, ఎంపీటీసీలు కలమ్మ సత్యనారాయణ, మాదవి యాదయ్య, శ్రీను, సర్పంచ్ వెంకటయ్య, పాండు, వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగ కిష్టయ్య పార్థీవ దేహానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే గాదరి కిశోర్



తుంగ కిష్టయ్య పార్థీవదేహానికి పూల మాలలు వేస్తున్న గాదరి కిశోర్

అడ్డగూడూరు డిసెంబర్ 31, మనంన్యూస్ : మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో ఆదివారం రోజున టిఆర్‌యస్ కార్యకర్త తుంగ శోభన్‌బాబు తండ్రి తుంగ కిష్టయ్య వయస్సు 64 సంవత్సరాలు ఆనారోగ్యం కారణంగా ఈదివారం రోజున మరణించడంతో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కిష్టయ్య పార్థీధ దేహానికి పూలమాలలు వేసిసంతాపం తెలిపారుదహాన సంస్కరణల ఖర్చుల కోసం. రూ.5000 లను ఆర్థిక సహాయం చేశారు.సంతాపం తెలిపారు.ఆయనతో పాటు మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చెర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్,రాష్ట్ర రెతువిభాగం అధ్యక్షులు కంచర్ల రామక్రిష్ణరెడ్డి, మండల అధ్యక్షులు పొన్నాల వెంకటేశ్వర్లు, సర్పంచ్ గ్రామస్థులు తదితరలు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం

నల్లగొండ రూరల్, డిసెంబర్ 31 మనం న్యూస్ : రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి విద్యాసాగర్ ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. టీఆర్ఎస్ పాలన పనితీరును మూడు సంవత్సరాలుగా సమీక్షిస్తే ఆవినీతి, ఆక్రమాలే ఆధికమన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు మాటల్లో చెప్పలేమన్నారు. ఆసరా పింఛన్లు నెల చివరి తేదిన ఇస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్ర పథకాలను వంద శాతం ఉపయోగించుకుంటామని కేంద్రం నుంచి వచ్చే ప్రతి పైసాను వదలమని చెప్పిన కేసీఆర్ ఆ మాటలను విస్మరించారన్నారు.

శబరి యాత్రకు బయల్దేరిన అయ్యప్ప స్వాములు



పడి పూజ నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు

చౌటుప్పల్, డిసెంబర్ 31 మనంన్యూస్ : చౌటుప్పల్ మండలంలోని అయ్యప్ప మాలాదారులు ఆదివారం లక్కారం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ బ్రహ్మంగారి దేవాలయంలో మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇరుముడి ధరించి శబరియాత్రకు బయలుదేరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కానుగు బాల్‌రాజ్, గుండెబోయిన అంజనేయులు, బొబ్బళ్ల మురళి, కానుగు చెన్నయ్య, కానుగు జంగయ్య, జి. వెంకటేశం, ఆకుల అర్జున్, కానుగు సాయి, కానుగు శేఖర్, ఎస్. సింహం, కానుగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో మకర సంక్రాంత్రి ఉత్సవాలు ప్రారంభం

నాగార్జునసాగర్ (ఫైలాన్ కాలని), డిసెంబర్ 31 మనం న్యూస్ : నాగార్జునసాగర్ ఫైలాన్ కాలనిలోని శ్రీలక్ష్మీ నరసింహాస్వామి ఆలయంలో ఆదివారం నుండి ధనుర్మాసం మకర సంక్రాంత్రి ఉత్సవాలు, సహస్రనామ పూజలు ప్రారంభమయ్యాయని అర్చకులు శ్రీపాదు శాస్త్రీ తెలిపారు. వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రతి మంగళవారం, శనివారం సహస్ర, సిందూరం పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీపాదు శాస్త్రీ, రాజుగౌడ్, నరసింహా, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులకు నిధులు ఇవ్వకుండా ఎలా పూర్తి చేస్తారు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి

నల్లగొండ రూరల్, డిసెంబర్ 31 మనం న్యూస్ : జిల్లాలో ఉన్న సాగు, తాగునీటి ప్రాజెక్టులకు నిధులు ఇవ్వకుండా ఏలా పూర్తిచేస్తారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రశ్నించారు. ఆదివారం ఆపార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నక్కలగండి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నిధులు ఇవ్వకుండా, నష్టపరిహారం ఇవ్వకుండా పోలీసుల చేత లాఠీచార్జీ చేయిస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను ప్రదాని నరేంద్ర మోదీ విస్మరించి పెట్టుబడి దారులకు కొమ్ము కాస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి అయిలయ్య, మల్లేషం, మామిడి సర్వయ్య, నాగిరెడ్డి, కందాల ప్రమీళ, పాలడుగు నాగార్జున పాల్గొన్నారు.

సన్మానం

రామన్నపేట, డిసెంబర్ 31 మనంన్యూస్ : మండల కేంద్రంలో సబ్ డివిజనల్ ఆఫీసర్‌గా రఘునందన్‌రావు పని చేస్తూ డిప్యూటీ రిజిస్ట్రార్‌గా పదోన్నత్తి పొంది హైదరాబాద్‌కు బదిలీ పై వెళ్తునందున మండల కేంద్రంలో లక్ష్మి సిల్క్ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రవనం సుధాకర్, జెల్ల వెంకటేశం, వనం నర్సింహా, పెండం భావన ఋషి, వనం భిక్షపతి, వనం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు

వలిగొండ, డిసెంబర్ 31 మనం న్యూస్ : వలిగొండ మండల కేంద్రంలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం నూతన సంవత్సరం ప్రవేశించనుండటంతో ఆ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలను జరుపుకున్నారు. ముఖ్యంగా యువకులు ఈ వేడుకలను అట్టహాసంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో బాణసంచాలు పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా మహిళలు తమ తమ వాకిళ్లలో రంగురంగుల ముగ్గులతో ఆలంకరించారు. మండల కేంద్రంలో నూతన సంవత్సరం సందర్భంగా వాడవాడలు సందడిగా కనిపించాయి.



న్యూఇయర్ సందర్భంగా నాగార్జునసాగర్‌లో పర్యాటకుల సందడి

సాగర్‌లో యాత్రికుల సందడి

నాగార్జునసాగర్ (హిల్‌కాలని), డిసెంబర్ 31 మనం న్యూస్ : నాగార్జునసాగర్ హిల్‌కాలనిలోని లాంచి స్టేషన్ వద్ద పండుగ సందడి నెలకొంది. వరుసగా రెండు రోజులు సెలవు దినాలు రావడంతో లాంచి స్టేషన్ వద్ద ప్రజలు క్యూ కడుతున్నారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని ఆహ్లాదకరమైన వాతావరణంలో యాత్రికులు కేరింతలు కొడుతూ లాంచి ప్రయాణం చేస్తున్నారు. లాంచి స్టేషన్ అధికారులు కూడ అత్యధికంగా ప్రజలు రావడంతో సంతోషం వెల్లబుచ్చారు. రెండు రోజుల నుండి తెలంగాణ లాంచి స్టేషన్‌కు రూ.2 లక్షల 50 వేలు ఆదాయం వచ్చినట్లు లాంచి స్టేషన్ మేనేజర్ సత్యం తెలిపారు. సరైన సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. కావున అధికారులు మేల్కోని వారి సౌకర్యాలను తీర్చాలని వారు పేర్కొన్నారు.



జగతయ్య విగ్రహానికి పూల మాలలు వేస్తున్న జెడ్పీటీసీ తండు సైదలు గౌడ్

జగతయ్యగౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

నల్లగొండ టౌన్, డిసెంబర్ 31 మనం న్యూస్ : కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల జగతయ్యగౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలని తిప్పర్తి జెడ్పీటీసీ తండు సైదులు గౌడ్ అన్నారు. ఆదివారం మర్రిగూడం స్టేజివద్ద ఉన్న జగతయ్య విగ్రహం వద్ద ఆయన 9వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరు పేదల అభివృద్ధికి జగతయ్య కృషి చేశారన్నారు. మర్రిగూడ గ్రామంలోని అనేక మందికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ఆయన చర్యలు తీసుకున్నారన్నారు. ఆయన మన మధ్య లేకపోయిన ఆయన ఆశయాలు బతికే ఉంటాయన్నారు. జగతయ్యగౌడ్ వర్ధంతిని, జయంతిని ప్రతి సంవత్సరం నిర్వహించడం హర్షనీయమన్నారు. అంతకు ముందు ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజీ సర్పంచ్ ఊట్కూరి వెంకట్ రెడ్డి, నాయకులు జెర్రిపోతు ఆశోక్‌గౌడ్, పెరిక ఉమా మహేశ్వర్, పెరిక కరణ్, యుగేందర్‌రెడ్డి, చిట్టిబాబు, పరమేష్, రవి, శివ పాల్గొన్నారు.

కష్టపడే వారు ఏ రంగంలో ఉన్నా గుర్తింపు...



సన్మాన సభలో మాట్లాడుతున్న నాయకులు

నల్లగొండ టౌన్, డిసెంబర్ 31 మనం న్యూస్ : కష్టపడే వారు ఏరంగంలో ఉన్న గుర్తింపు వస్తుందని పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి నర్సింహ్మారెడ్డి అన్నారు. కేతేపల్లి మండలం చెరుకుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఇటీవల రిటైర్ అయిన గొర్రె వెంకట్‌రెడ్డి పదవి విరమణ సన్మాన సభను ఆదివారం పట్టణంలోని లక్ష్మీగార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసిన వెంకట్‌రెడ్డి అనేక మంది విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దారన్నారు. అంధుల పాఠశాల కార్యదర్శి చొక్కారావు మాట్లాడుతూ వెంకట్‌రెడ్డి ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారన్నారు. ఆయన ఉపాధ్యాయ వృత్తి నుండి విరమణ పొందిన ఆయన సూచనలు, సలహాలను నేటి ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మాజీ నాయకులు సుదర్శన్‌రెడ్డి, పిఆర్‌టియు పత్రికా సంపాదకులు వెంకట్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులు యశోదమ్మ, కృష్ణారెడ్డి, వినయ్‌కుమార్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

సాగర్ ఎస్ఐ గౌరీనాయుడుకు సీఐగా ప్రమోషన్



సిఐగా ప్రమోహన్ పొందిన ఎస్ఐ గౌరీనాయుడు

నాగార్జునసాగర్ (హిల్‌కాలని), డిసెంబర్ 31 మనం న్యూస్ : నాగార్జునసాగర్ ఎస్ఐగా పనిచేస్తున్న వై.గౌరీనాయుడుకు డిజిపి మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సిఐగా పదోన్నతి కల్పిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా గౌరీనాయుడు మాట్లాడుతూ నాగార్జునసాగర్‌లో శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పనిచేశామన్నారు. సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూశామన్నారు. సంవత్సరం పాటు నాగార్జునసాగర్‌లో పనిచేసిన అనుభవం ఎప్పటికి మరిచిపోలేమన్నారు. శాంతి భద్రత పరిరక్షణలో ప్రధాన పాత్ర పోషించి ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యాకలాపాలు జరగకుండ చూసుకుంటూ సిబ్బందితో మమేకమై ఫ్రెండ్లీ పోలీసు కలుపుకొని విధులను ప్రశాంతంగా నిర్వహించామన్నారు. ప్రభుత్వం తన సేవలను గుర్తించి సిఐగా ప్రమోహన్ కల్పించడం హర్షనీయమన్నారు. ఉన్నత పదవిలో ఉన్నా కూడ శాంతి భద్రత పరిరక్షణలో రాజీ లేకుండా పనిచేస్తామన్నారు. సిఐగా ప్రమోహన్ పొందిన గౌరీ నాయుడును పోలీస్టేషన్ సిబ్బంది, స్థానిక నాయకులు అభినందించారు.

బీబీనగర్ నిమ్స్ పనులను వెంటనే పూర్తిచేయాలి



కుంభం అనిల్ కుమార్‌రెడ్డి

వలిగొండ, డిసెంబర్ 31 మనం న్యూస్ : బీబీనగర్ నిమ్స్ పనులను వెంటనే పూర్తిచేయాలని భువనగిరి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు అవుతున్నా నేటికి పూర్తిచేయక పోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. ప్రజా ఆరోగ్యమే ప్రధానమని చెప్పుకుంటున్న టీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలపట్ల ఎందుకింత నిర్లక్ష్యమని ఆయన ప్రశ్నించారు. భువనగిరి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో అందుబాటులో ఉన్న నిమ్స్ ఆసుపత్రిని పూర్తి చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని ఇప్పటికైన తక్షణమే ఈ పనులను పూర్తిచేసి ప్రజలకు వైద్యసేవలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వలను తక్షణమే పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజలకు సమృద్ధిగా తాగునీరు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులకు పెద్దపీఠ వేస్తున్నామని చెప్పుకుంటున్న పాలకులు ఇలాంటి ప్రాజెక్టులను ఎందుకు త్వరితగతిన పూర్తి చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్న ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి తప్పా టీఆర్ఎస్ ప్రభుత్వం వరగబెట్టింది ఏమీలేదని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిందని, 2019లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

శిశుగృహాలో చిన్నారులకు పూర్తిస్థాయి వైద్యం

కలెక్టర్ గౌరవ్ ఉప్పల్



శిశుగృహాలో మాట్లాడుతున్న కలెక్టర్

నల్లగొండ టౌన్, డిసెంబర్ 31 మనం న్యూస్ : శిశుగృహాలో చిన్నారులకు పూర్తిస్థాయిలో వైద్యం అందిస్తున్నారని కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. శిశుగృహాలో నిర్వహిస్తున్న ఏఎన్ఎంల శిక్షణ కార్యక్రమంలో ఆదివారం ఆయన మాట్లాడారు. శిశుగృహాలో పుట్టిన రెండు మూడు రోజులకే చిన్నారులను తీసుకవస్తున్నారన్నారు. చిన్నారులకు బాగోగులు చూడడానికి ఏఎన్ఎంలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వారు ప్రతిరోజు పాటించాల్సిన నియమాలు శుభ్రత గురించి తెలుపామన్నారు. శిశుగృహ నూతన బిల్డింగ్ కనుక చలికాలం అధికంగా ఉండటంతో శిశుగృహాలో వెచ్చదనం కోసం స్పెషల్ దర్మమీటర్‌ను పెట్టామన్నారు. ఇటీవల ఆనారోగ్యానికి గురైన చిన్నారులకు నాణ్యమైన వైద్యం అందించడానికి హైద్రాబాద్‌లోని రేయిన్‌బో ఆసుపత్రిలో చికిత్స అందించామన్నారు. ఒక్కో చిన్నారికి 2 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు ప్రభుత్వం తరుపున ఖర్చు చేశామన్నారు. ఆడపిల్లలను అమ్మవద్దని పోలీస్, రెవిన్యూశాఖ ఆధ్వర్యంలో తల్లి దండ్రులకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడి పుష్పలత, ఐసిడిఎస్ నల్లగొండ, సూర్యాపేట జిల్లాల ఆర్గనైజర్ మాలే శరణ్యారెడ్డి, జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరిండెంట్ నర్సింగ్‌రావు, డాక్టర్ దామెర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- 2019 ఎన్నికలలో కోదాడలో గులాబి జెండా ఎగరవేయాలి : కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి
- టీఆర్ఎస్ ఆత్మీయ సభకు తరలివచ్చిన ముఖ్యకార్యకర్తలు



కేక్ కట్ చేస్తున్న కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి



సమావేశంలో పాల్గొన్న టీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తలు

కోదాడ,డిసెంబర్ 31 మనంన్యూస్ : కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం నియోజకవర్గ టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మెళన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా కోదాడ టిఆర్ఎస్ ఇన్‌చార్జి మరియు మార్కెట్ కమిటి చైర్మన్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి పాల్గొన్ని మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కోదాడ నియోజకవర్గంలో టిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని మండలాల వారిగా నాయకులకు ,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రముఖ్యమంత్రి రైతు సంక్షేమం కోసం 24 గంటలు ఉచిత కరెంటు, ఎరువుల పంపిణీ, గేదేలు, గొర్రెలు పలు రకాల పథకాలు అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడతున్న పథకాలు గడగడపకు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తీసుకవెళ్లాలన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని సంక్షేమ పథకాలు కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల మధ్య నిర్వహించారు.అనంతరం మండలాల వారిగా ముఖ్య నాయకులతో మాట్లాడించి, వారు చెప్పే సమస్యలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనితనాగరాజు, టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని బాబు, డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు డేగబాబు, చిలుకూరు ఎంపిపి బొలిశెట్టి నాగేంద్రబాబు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పార సీతయ్య డిసిసిబి డైరెక్టర్ గరిణె కోటేశ్వరరావు ,పట్టణ అధ్యక్షుడు కుక్కడపు బాబు,గట్ల కోటేశ్వరరావు, మండలపార్టీ అధ్యక్షులు వట్టికూటి నాగయ్య, బూతుకూరి వెంకటరెడ్డి, కందిబండ సత్యం, శంకరశెట్టి కోటేశ్వరావు, మేరా, వ్యవసాయమార్కెట్ వైస్ చైర్మన్ మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, విజయ్‌కుమార్, రాధాదేవి, కమతం వెంకటేశ్వర్లు, రాయపూడి వెంకటనారాయణ, కౌన్సిలర్లు కెఎల్ఎన్ ప్రసాద్, నహీం, ఖాజాగౌడ్, చిలక రమేష్, అంబటి కర్ర శ్రీను ,మార్కెట్ కమిటి డైరెక్టర్ నెమ్మాది భాస్కర్, టిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యాక్షుడు గంధం పాండు, పిట్టల బాగ్యమ్మ,గంధం రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

2019 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

: ఆర్డీఆర్



కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పుతున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి

జాజిరెడ్డిగూడెం, డిసెంబర్ 31 మనంన్యూస్: 2019 ఎన్నికల్లో కేంద్రాలో, రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కుంచమర్తి గ్రామపంచాయతీ ఆవాసం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిచిందన్నారు. గ్రామాలను అభివృద్ది చేయడం కాంగ్రెస్‌పార్టీ ద్వారానే సాధ్యమన్నారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు నారబోయిన వెంకటేశ్వర్లు, పిట్లల రాంబాబు, మహేష్, గోంద్ర, యల్లయ్య, రమేష్, అర్వపల్లి, వేణు, సైదులతో పాటు మరి కొంత మంది చేరారు. ఈకార్యక్రమంలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దరూరి యోగానందచారి, అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, సంపత్, వెంకన్న, వనం, గోపాల్, బెర్రబోయిన మహరాజు, రమావత్ శేఖర్, పెసర సతీష్‌రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే

– టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్, డిశంబర్ 31 మనం న్యూస్ : నియోజకవర్గ కేంద్రంలో నేడు హుజూ ర్‌నగర్, కోదాడ నియో జకవర్గాల ప్రజలతో సమావేశమ య్యేందుకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హజరై విజయవంతం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నూతన సంవత్సరం ప్రారంభ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి రెండు నియోజకవర్గాల ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కుటుంబ సమేతంగా హజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో భారీ కేకింగ్ కటింగ్, ఏపూరి సోమన్న బృందంచే ధూంధాం, సాంస్కృతిక కార్యక్రమాలు, సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం కాంగ్రెస్ భవ న్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్ మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి అందరూ హజరై విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఎం.డి నిజామొద్దీన్, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, చక్కెర వీరారెడ్డి, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మన్సూర్‌అలీ, సుతారి వేణుగోపాల్, ఎం.డి అజీజ్‌పాషా, యరగాని గురవయ్య, ముశం సత్యనారాయణ, గంగసాని యల్లారెడ్డి, కుక్కడపు మహేష్, కోలపూడి యోహాన్, దగ్గుపాటి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపిటీసీ ఉప ఏన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం

- మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ పాల్వాయి శ్రవంతి
- డిసిసి ప్రధాన కార్యదర్శి నారబోయిన రవి




నామినేషన్ పత్రం అందజేస్తున్న అభ్యర్థి మునుకుంట్ల గోపాల్

మునుగోడు డిసెంబర్ 31 మనం న్యూస్ : కిష్టాపురం యంపిటిసి ఉప ఎన్నికకు ఆదివారం కిష్టాపురం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మునుకుంట్ల గోపాల్ బైక్ ర్యాలితో మునుగోడు యంపిడిఓ కార్యాలయాలనికి చేరుకొని ఎన్నికల అధికారి రాజ్ కుమార్, యంపిడిఓ సీతాకుమారికి యంపిటిసి నామినేషన్ పత్రం అందజేసారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ పాల్వాయి శ్రవంతి,డిసిసి ప్రధాన కార్యదర్శి నారబోయిన రవి మాట్లాడుతూ ఈ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే విజయం సాదిస్తుందని,ఈ విజయంతోనే తెరాస పార్టీ అంతం మొదలౌతుందని, తెరాస ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రజలే చూస్తున్నారని,మల్లి కాంగ్రెస్ పాలనతోనే ప్రజల్లో ఆనందం ఉంటుందని, ఈ ఉపఎన్నిక గెలుపుకు నాయకులూ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్,మండలాధ్యక్షుడు జాల వెంకన్న యాదవ్,కుంబం శ్రీనివాస్ రెడ్డి,నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి,పోలగొని సత్యం,పాల్వాయి రాంరెడ్డి,బూడిద లింగయ్య ,బండారి యాదయ్య,పందుల భాస్కర్,సాగర్ల లింగస్వామి,దుబ్బ రాజశేఖర్,జంగిలి నాగరాజు,బీసం విజయ్ తదితరులున్నారు.

దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?

1. కిందివాటిలో ట్రోపియన్ నైసర్గిక స్వరూపంగా దేన్ని అభివర్ణిస్తారు?
   1) దక్కన్ పీఠభూమి
   2) ఉత్తర మైదానాలు
   3) పశ్చిమ కనుమలు
   4) తూర్పు కనుమలు
2. హరిశ్చంద్ర కొండలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
   1) మహారాష్ట్ర 2) గుజరాత్
   3) ఛత్తీస్‌గఢ్ 4) అసోం
3. కిందివాటిలో సరికాని జత ఏది?
   1) అజంతా గుహలు - మహారాష్ట్ర
   2) బాబుబుడాన్ కొండలు - అసోం
   3) పళని కొండలు - తమిళనాడు
   4) వావుల్‌మలై శిఖరం - కర్ణాటక
4. నీలగిరి కొండల్లో ఎత్తైన శిఖరం ఏది?
   1) అనైముడి 2) ఉదకమండలం
   3) దొడబెట్ట 4) కల్సూభాయ్
5. పశ్చిమ కనుమలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?
   1) ఇవి ఉత్తరాన తపతి నది నుంచి దక్షిణాన కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్నాయి
   2) తూర్పు కనుమలతో పోలిస్తే వీటి ఎత్తు తక్కువ
   3) ఇవి పీఠభూమి వైపు కంటే అరేబియా సముద్రం వైపు అధికంగా వాలి ఉంటాయి
   4) ఇవి సుమారు 1600 కి.మీ. పొడవు విస్తరించి ఉన్నాయి
6. జీవవైవిధ్య ప్రాంతమైన 'సైలెంట్ వ్యాలీ' ఏ రాష్ట్రంలో ఉంది?
   1) కేరళ 2) కర్ణాటక
   3) తమిళనాడు 4) పశ్చిమ బెంగాల్
7. దక్షిణ భారతదేశంలో అత్యంత ఎత్తైన రాష్ట్రం ఏది?
   1) మహారాష్ట్ర 2) తెలంగాణ
   3) గోవా 4) కర్ణాటక
8. దిల్వారా దేవాలయం ఏ పర్వతాల్లో ఉంది?
   1) వింధ్య పర్వతాలు
   2) సాత్పూరా పర్వతాలు
   3) సహ్యాద్రి పర్వతాలు
   4) ఆరావళి పర్వతాలు
9. పశ్చిమ కనుమల్లో, ద్వీపకల్ప పీఠభూమిలో అతి ఎత్తైన శిఖరం ఏది?
   1) గురుశిఖర్ 2) అనైముడి
   3) సారామతి 4) దూప్‌గఢ్
10. అనైముడి శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) కర్ణాటక 2) కేరళ
    3) తమిళనాడు 4)మహారాష్ట్ర
11. పర్వతాలు, ఎత్తైన శిఖరాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత ఏది?
    1) ఆరావళి పర్వతాలు - గురుశిఖర్
    2) అన్నామలై కొండలు - అనైముడి
    3) సాత్పూరా శ్రేణులు - దూప్‌గఢ్
    4) రాజమహల్ కొండలు - సారామతి
12. సాత్పూరా శ్రేణులు ఏయే నదుల మధ్య విస్తరించి ఉన్నాయి?
    1) నర్మద, సోన్ 2) నర్మద, తపతి
    3) నర్మద, చంబల్ 4) తపతి, చంబల్
13. గ్రానరీ ఆఫ్ కేరళ అని పిలిచే కనుమ ఏది?
    1) బోర్ ఘాట్ 2) థాల్ ఘాట్
    3) బాల్ ఘాట్ 4) పాల్ ఘాట్
14. కొడైకెనాల్ వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?
    1) పళని కొండలు
    2) నీలగిరి కొండలు
    3) అన్నామలై కొండలు
    4) ఇలైమలై కొండలు
15. వింధ్య పర్వతాలు, సాత్పూరా పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
    1) తపతి 2) నర్మద
    3) సోన్ 4) చంబల్
16. సాత్పూరా, అంజతా పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
    1) తపతి 2) నర్మద
    3) సబర్మతి 4) గోదావరి
17. మౌంట్ అబూ వేసవి విడిది కేంద్రం ఏ పర్వతాల్లో ఉంది?
    1) సాత్పూరా పర్వతాలు
    2) వింధ్య పర్వతాలు
    3) సహ్యాద్రి పర్వతాలు
    4) ఆరావళి పర్వతాలు
18. రూఫ్ ఆఫ్ ది సౌత్ అని ఏ రాష్ట్రాన్ని పిలుస్తారు?
    1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
    3) ఛత్తీస్‌గఢ్ 4) కర్ణాటక
19. భారతదేశాన్ని ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజించే పర్వత శ్రేణులేవి?
    1) ఆరావళి పర్వతాలు
    2) పశ్చిమ కనుమలు
    3) వింధ్య, సాత్పూరా పర్వతాలు
    4) సహ్యాద్రి పర్వతాలు
20. క్వీన్ ఆఫ్ హిల్‌స్టేషన్స్ అని దేన్ని పిలుస్తారు?
    1) మౌంట్ అబూ 2) ఊటీ
    3) కొడైకెనాల్ 4) పచ్‌మరి
21. పచ్‌మరి వేసవి విడిది కేంద్రం ఏ కొండల్లో ఉంది?
    1) మహదేవ్ కొండలు
    2) కైమోర్ శ్రేణులు
    3) రాజమహల్ కొండలు
    4) పళని కొండలు
22. పశ్చిమ కనుమలు, తూర్పు కనుమలు ఎక్కడ కలుసుకుంటాయి?
    1) కార్డమమ్ 2) షవరాయ్
    3) పళని 4) నీలగిరి
23. మైకాల్ పర్వత శ్రేణి ఎక్కడ వ్యాపించి ఉంది?
    1) రాజస్థాన్ 2) తమిళనాడు
    3) హరియాణా 4) ఛత్తీస్‌గఢ్
24. భారత ద్వీపకల్పంలో సహ్యాద్రి పర్వత శ్రేణి అని పిలిచే పర్వత శ్రేణి ఏది?
    1) పశ్చిమ కనుమలు
    2) నీలగిరి పర్వతాలు
    3) తూర్పు కనుమలు
    4) సాత్పూరా పర్వతాలు
25. షవరాయ్ పర్వతాలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
    1) కేరళ 2) కర్ణాటక
    3) తమిళనాడు 4) గుజరాత్
26. హిమాలయ పర్వత వ్యవస్థ ఏ యుగానికి చెందింది?
    1) పూర్వ కేంబ్రియన్



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జాగ్రఫీ

    2) పేలియోజోయిక్
    3) మీసోజోయిక్ 4) టెర్షియరీ
27. ఉత్కళ మైదానంలో ఉన్న ప్రముఖ డెల్టా ఏది?
    1) పెన్నా 2) కావేరి
    3) మహానది 4) గంగానది
28. జతపరచండి

తీరం	రాష్ట్రం
i. సర్కార్ తీరం	a. పశ్చిమ బెంగాల్
ii. వంగ తీరం	b. ఒడిశా
iii. కోరమాండల్ తీరం	c. ఆంధ్రప్రదేశ్
iv. ఉత్కళ తీరం	d. తమిళనాడు

    1) i-b, ii-c, iii-d, iv-a
    2) i-c, ii-b, iii-d, iv-a
    3) i-c, ii-a, iii-b, iv-d
    4) i-c, ii-a, iii-d, iv-b
29. దివైర్, దేసూరి, పిప్లిఘాట్ తదితర కనుమలు ఏ పర్వత శ్రేణుల్లో ఉన్నాయి?
    1) పశ్చిమ కనుమలు
    2) తూర్పు కనుమలు
    3) ఆరావళి పర్వతాలు
    4) వింధ్య, సాత్పూరా పర్వతాలు
30. థాల్ ఘాట్, బోర్ ఘాట్, పాల్ ఘాట్ తదితర కనుమలు ఏ పర్వతాల్లో ఉన్నాయి?
    1) వింధ్య పర్వతాలు
    2) సాత్పూరా శ్రేణులు
    3) పశ్చిమ కనుమలు
    4) తూర్పు కనుమలు
31. కల్సూభాయ్ శిఖరం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మహారాష్ట్ర 2) కేరళ
    3) కర్ణాటక 4) తమిళనాడు
32. కేరళలో నీలగిరి కొండల తర్వాత విస్తరించి ఉన్న పశ్చిమ కనుమలను ఏమంటారు?
    1) బాబు బుడాన్ కొండలు
    2) ఇలైమలై పర్వతాలు
    3) పంచమలై కొండలు
    4) కైమూర్ పర్వత శ్రేణి
33. కిందివాటిలో అతిపురాతన ముడుత పర్వతాలేవి?
    1) హిమాలయాలు
    2) ఆరావళి పర్వతాలు
    3) పశ్చిమ కనుమలు
    4) వింధ్య పర్వతాలు
34. గౌరీశంకర్ శిఖరం ఏ పర్వతాల్లో ఉంది?
    1) హిమాలయాలు
    2) సహ్యాద్రి పర్వతాలు
    3) తూర్పు కనుమలు
    4) సాత్పూరా పర్వతాలు
35. భారతదేశంలోనే ఎత్తైన జోగ్/జొరసొప్పా జలపాతం ఏ నదిపై ఉంది?
    1) కావేరి నది 2) శివ సముద్రం
    3) జోగ్ నది 4) శరావతి
36. తూర్పు కనుమలు ఏ శిలలతో ఏర్పడ్డాయి?
    1) బసాల్ట్, నీస్ 2) గ్రానైట్, బసాల్ట్
    3) ఖొండాలైట్, షిస్ట్
    4) ఖొండాలైట్, చార్నోకైట్
37. కిందివాటిలో సరికాని జత ఏది?
    1) మెరీనా బీచ్ - తమిళనాడు
    2) కోవలం బీచ్ - కేరళ
    3) మైపాడు బీచ్ - ఆంధ్రప్రదేశ్
    4) గంగాసాగర్ బీచ్ - గుజరాత్
38. కిందివాటిలో తమిళనాడుకు చెందని కొండలేవి?
    1) జవ్వాది కొండలు
    2) మైకాల్ పర్వతాలు
    3) గొండుమలై కొండలు
    4) పంచమలై కొండలు
39. కేరళలోని తీరాన్ని ఏమంటారు?
    1) కెనరా తీరం 2) కొంకణ్ తీరం
    3) మలబార్ తీరం 4) చోళ తీరం
40. అష్టముడి, వెంబనాడ్ సరస్సులు ఏ తీరంలో ఉన్నాయి?
    1) కోరమండల్ 2) కొంకణ్
    3) మలబార్ 4) వంగ
41. ఆటుపోటులకు ప్రసిద్ధి చెందిన మైదానం?
    1) ఉత్కళ మైదానం
    2) గుజరాత్ మైదానం
    3) కొంకణ్ మైదానం
    4) కేరళ మైదానం
42. మహారాష్ట్రలోని తీర మైదానాన్ని ఏమని పిలుస్తారు?
    1) మలబార్ మైదానం
    2) వంగ మైదానం
    3) కొంకణ్ మైదానం
    4) రాణ్ ఆఫ్ కచ్ మైదానం
43. లాగూన్‌లు, కాయల్స్‌కు ప్రసిద్ధి చెందిన తీరం ఏది?
    1) మలబార్ తీరం 2) ఉత్కళ తీరం
    3) కొంకణ్ తీరం 4) వంగ తీరం
44. దక్కన్ పీఠభూమికి, కొంకణ్ మైదానానికి మధ్య ఉన్న ముఖ్యమైన దారులేవి?
    1) థాల్‌ఘాట్, పాల్‌ఘాట్
    2) పాల్‌ఘాట్, పెన్‌కోట్టై ఖాళీ ప్రదేశం
    3) పాల్‌ఘాట్, బోర్‌ఘాట్
    4) బోర్‌ఘాట్, థాల్‌ఘాట్
45. మహారాష్ట్రలో అతి ఎత్తైన గిరి విహార స్థలం ఏది?
    1) పంచ్‌గని 2) మహాబలేశ్వర్
    3) మతేరాన్ 4) చికల్‌దారా
46. మలబార్ తీరంలోని వెనుక జలాలను ఏమని పిలుస్తారు?
    1) కోర్స్ 2) థరియన్
    3) కాయల్స్ 4) కోస్
47. కళింగ తీరమైదానం ఏ రాష్ట్రంలో విస్తరించి ఉంది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఆంధ్రప్రదేశ్
    3) ఒడిశా 4) కర్ణాటక
48. కిందివాటిలో తూర్పు కనుమలకు చెందని కొండలేవి?
    1) పంచమలై కొండలు
    2) షెవరాయ్ కొండలు
    3) పాలకొండలు 4) పళని కొండలు
49. నిమజ్జిత తీరం అని దేన్ని పిలుస్తారు?
    1) రాణ్ ఆఫ్ కచ్ తీరం
    2) కోరమండల్ తీరం
    3) మలబార్ తీరం 4) కొంకణ్ తీరం
50. బసాల్ట్ నేలలకు ప్రసిద్ధి చెందిన తీర మైదానం ఏది?
    1) కొంకణ్ మైదానం
    2) కెనరా మైదానం
    3) మలబార్ మైదానం
    4) వంగ మైదానం
51. యాలకుల కొండలు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
    1) కర్ణాటక 2) గోవా
    3) కేరళ 4) మహారాష్ట్ర
52. పశ్చిమ కనుమలు.. నీలగిరి కొండలను ఏ ప్రాంతంలో కలుస్తాయి?
    1) గూడూరు 2) గుడలూరు
    3) కొడైకెనాల్ 4) కన్యాకుమారి

సమాధానాలు

1) 3;	2) 1;	3) 2;	4) 3;
5) 2;	6) 1;	7) 4;	8) 4;
9) 2;	10) 2;	11) 4;	12) 2;
13) 4;	14) 1;	15) 2;	16) 1;
17) 4;	18) 4;	19) 3;	20) 2;
21) 1;	22) 4;	23) 4;	24) 1;
25) 3;	26) 4;	27) 3;	28) 4;
29) 3;	30) 3;	31) 1;	32) 2;
33) 2;	34) 1;	35) 4;	36) 4;
37) 4;	38) 2;	39) 3;	40) 3;
41) 2;	42) 3;	43) 1;	44) 4;
45) 2;	46) 3;	47) 3;	48) 4;
49) 3;	50) 1;	51) 3;	52) 2.

ప్రవేశాలు
బిట్‌శాట్ - 2018

దేశంలోనే ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ.. బిట్స్ పిలానీ 2018లో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే బిట్‌శాట్-2018కి ప్రకటన విడుదల చేసింది.

- కోర్సులు: బీఈ (కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ.
- అర్హత: 60 శాతం అగ్రిగేట్ మార్కులతో ఇంటర్మీడియెట్ ఎంపీసీ/10+2 ఉత్తీర్ణత. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల్లో ప్రతి సబ్జెక్టులో 50 శాతం మార్కులు రావాలి.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తు రుసుం: రూ.2750 (మహిళలకు రూ.2250)
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మార్చి 13, 2018
- వెబ్‌సైట్: www.bitsadmission.com

ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
కరెంట్ అఫైర్స్

1. 2017 జూలై 13న చైనాకు చెందిన మానవ హక్కుల కార్యకర్త లియు జియావోబో మరణించారు. ఆయనకు నోబెల్ శాంతి బహుమతి ఏ సంవత్సరంలో లభించింది?
1) 2008 2) 2009
3) 2010 4) 2011

2. 2017 జూలైలో 18వ ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా) అవార్డుల ఉత్సవాన్ని ఏ నగరంలో నిర్వహించారు?
1) మాడ్రిడ్ 2) న్యూయార్క్
3) టొరొంటో 4) దుబాయ్

3. 2017 జూలై 15న ప్రతిష్ఠాత్మక వింబుల్డన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకున్న క్రీడాకారిణి ఎవరు?
1) వీనస్ విలియమ్స్
2) ఏంజెలిక్ కెర్బర్
3) గార్బిన్ ముగురుజా
4) కరోలిన్ వోజ్నియాకి

4. 2017 మార్చిలో 'సెంటర్స్ ఫర్ మెడికేర్ అండ్ మెడికెయిడ్ సర్వీసెస్'కు సారథిగా నియమితురాలైన భారతీయ అమెరికన్ ఎవరు?
1) అంజలి త్రిపాఠి 2) టీనా షా
3) ప్రమీలా జయపాల్ 4) సీమా వర్మ

5. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏ తేదీన నిర్వహిస్తారు?
1) మార్చి 12 2) మార్చి 15
3) ఏప్రిల్ 12 4) ఏప్రిల్ 15

6. గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డు (2016)కు ఏ దర్శకుడిని ఎంపిక చేశారు?
1) రామ్ మధ్వానీ 2) రామ్‌రెడ్డి
3) హేమంత్‌రావు
4) రాజేంద్రసింగ్ బాబు

7. 2017 మార్చిలో అమెరికాలో ప్రతిష్ఠాత్మక 'రీజెనెరాన్ సైన్స్ టాలెంట్ సెర్చ్' పోటీలో మొదటి స్థానంలో నిలిచిన భారతీయ అమెరికన్ టీనేజర్ ఎవరు?
1) ఇంద్రాణి దాస్ 2) అర్జున్ రమణి
3) అర్చనా వర్మ 4) వృందా మదన్

8. కిందివాటిలో ప్రస్తుతం ఏ దేశానికి మహిళా ప్రధానమంత్రి లేరు?
1) నార్వే 2) బంగ్లాదేశ్
3) యునైటెడ్ కింగ్‌డమ్
4) నెదర్లాండ్స్

9. బ్రిటన్‌కు చెందిన 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టీహెచ్ఈ)' 2017కు ప్రకటించిన ఉత్తమ యూనివర్సిటీల ర్యాంకింగ్స్‌లో 8వ ర్యాంక్ సాధించిన భారత విద్యా సంస్థ ఏది?
1) భారతీయార్ యూనివర్సిటీ - కోయంబత్తూర్
2) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు
3) జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, న్యూఢిల్లీ
4) విశ్వభారతి యూనివర్సిటీ - కోల్‌కతా

10. ప్రపంచ మూత్రపిండాల దినోత్సవాన్ని (వరల్డ్ కిడ్నీ డే) ఏ రోజున నిర్వహిస్తారు?
1) జనవరి రెండో గురువారం
2) ఫిబ్రవరి రెండో గురువారం
3) మార్చి రెండో గురువారం
4) ఏప్రిల్ రెండో గురువారం

11. ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
1) సుభాష్ గార్గ్ 2) శక్తికాంత దాస్
3) మైకేల్ పాత్రా 4) బి.పి.కనుంగో

12. భారత ప్రభుత్వం.. బ్రిటిష్ విధానానికి అనుగుణంగా ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సరాన్ని ఎప్పుడు ఆమోదించింది?
1) 1857 2) 1867
3) 1877 4) 1887

13. కోర్టు ధిక్కార కేసులో జస్టిస్ సీఎస్ కర్ణన్‌కు సుప్రీంకోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఆయన ఏ హైకోర్టుకు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు?
1) ఢిల్లీ హైకోర్టు 2) కలకత్తా హైకోర్టు
3) పాట్నా హైకోర్టు
4) గుజరాత్ హైకోర్టు

14. ఏప్రిల్ - మార్చి ఆర్థిక సంవత్సర విధానానికి స్వస్తి పలికి, జనవరి - డిసెంబర్ ఆర్థిక సంవత్సరానికి మారాలని సూచించిన ఆర్థిక వ్యవహారాల స్థాయీ సంఘానికి నేతృత్వం వహించిందెవరు?
1) మల్లికార్జున్ ఖర్గే 2) పి.చిదంబరం
3) సచిన్ పైలట్ 4) వీరప్ప మొయిలీ

15. న్యూయార్క్‌లో ఇటీవల నిర్వహించిన వేలంలో ప్రఖ్యాత భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ వేసిన ఏ చిత్రం రూ.11 కోట్లకు అమ్ముడుపోయింది?
1) శకుంతల 2) అహల్య
3) దమయంతి 4) సరస్వతి

16. మార్టిన్ లండ్‌స్టెడ్ ఏ కంపెనీకి ప్రెసిడెంట్, సీఈవోగా ఉన్నారు?
1) ఫోర్డ్ 2) వోల్వో
3) జనరల్ మోటార్స్ 4) టయోటా

17. ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) నివేదిక ప్రకారం ప్రపంచంలో నివాసయోగ్యమైన అత్యంత చౌక నగరం?
1) అల్మటీ, కజకిస్థాన్
2) లాగోస్, నైజీరియా
3) కరాచీ, పాకిస్థాన్
4) బుకారెస్ట్, రుమేనియా

18 ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ సర్వే ప్రకారం భారత్‌లో అత్యంత చౌక అయిన నగరం ఏది?
1) చెన్నై 2) ముంబై
3) బెంగళూరు 4) న్యూఢిల్లీ

19. ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?
1) హాంగ్‌కాంగ్ 2) సింగపూర్
3) జ్యూరిచ్ 4) కోపెన్‌హాగెన్

20. భారత్‌లో పర్యటించిన షౌకత్ అలీ సోధున్ ఏ దేశానికి ఉప ప్రధానమంత్రి
1) అజర్‌బైజాన్ 2) మాల్దీవులు
3) ఆర్మీనియా 4) మారిషస్

21. ప్రముఖ బహుళజాతి ఉత్పత్తి సంస్థ వోల్వో ఏ దేశానికి చెందింది?
1) స్వీడన్ 2) నార్వే
3) నెదర్లాండ్స్ 4) జర్మనీ

22. కె.సి.కె అంతర్జాతీయ అవార్డులను ఏ రంగంలో విశిష్ట కృషి చేసినవారికి ప్రదానం చేస్తారు?
1) చలనచిత్ర రంగం 2) పత్రికా రంగం
3) సామాజిక సేవ 4) ప్రజా సేవ

23. ఫోర్బ్స్ 'ప్రపంచ బిలియనీర్లు - 2017' జాబితాలో ముకేశ్ అంబానీకి ఏ స్థానం లభించింది?
1) 31 2) 41 3) 33 4) 43

24. ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో రెండో స్థానాన్ని పొందిన వారెన్ బఫెట్ ఏ సంస్థకు అధిపతి?
1) అమెజాన్ 2) ఒరాకిల్
3) వెరైజాన్ 4) బెర్క్‌షైర్ హతవే

25. ఫార్చ్యూన్ 'ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల' జాబితాలో 26వ స్థానం దక్కించుకున్న భారతీయ మహిళ ఎవరు? (ఈ జాబితాను 2017, మార్చిలో విడుదల చేశారు)
1) కిరణ్ మజుందార్ షా
2) చందా కొచ్చర్
3) సావిత్రి జిందాల్
4) అరుంధతీ భట్టాచార్య

26. ఫార్చ్యూన్ ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల జాబితాలో అగ్రస్థానం ఎవరికి లభించింది?
1) థియో ఎప్‌స్టీన్ 2) జాక్ మా
3) పోప్ ఫ్రాన్సిస్ 4) మెలిండా గేట్స్

27. ఇంటర్నెట్ సంస్థ టికోనా నెట్‌వర్క్స్‌కు చెందిన 4జీ వ్యాపారాన్ని రూ.1600 కోట్లకు కొనుగోలు చేసిన సంస్థ ఏది?
1) వొడాఫోన్ 2) ఎయిర్‌టెల్
3) రిలయన్స్ జియో 4) బీఎస్ఎన్ఎల్

28. 'స్టేట్ ఆఫ్ ది ఇయర్' పురస్కారాన్ని ప్రముఖ టీవీ ఛానెల్ 'సీఎన్‌బీసీ టీవీ18' ఏ రాష్ట్రానికి ప్రదానం చేసింది?
1) మహారాష్ట్ర 2) తెలంగాణ
3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్

29. 2017 మార్చి 28, 29 తేదీల్లో జీ-20 ఫ్రేమ్‌వర్క్ వర్కింగ్ గ్రూప్ (ఎఫ్‌డబ్ల్యూజీ) సమావేశాలకు ఆతిథ్యమిచ్చిన నగరం ఏది?
1) పనాజీ 2) న్యూఢిల్లీ
3) వారణాసి 4) భోపాల్

30. 2017 మార్చిలో అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ మ్యాగజైన్ 'బ్యారన్స్', వరల్డ్ 30 బెస్ట్ సీఈవోల జాబితాను విడుదల చేసింది. దీనిలో చోటు దక్కించుకున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎండీ ఎవరు?
1) దీపక్ పరేఖ్ 2) రానా కపూర్
3) ఆదిత్య పురి 4) దీపక్ మిత్రా

31. భారత క్రికెట్ జట్టు బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీని ఏ దేశాన్ని ఓడించి కైవసం చేసుకుంది?
1) వెస్టిండీస్ 2) ఇంగ్లండ్
3) న్యూజిలాండ్ 4) ఆస్ట్రేలియా

సమాధానాలు

1) 3; 2) 2; 3) 3; 4) 4;
5) 2; 6) 3; 7) 1; 8) 4;
9) 2; 10) 3; 11) 4; 12) 2;
13) 2; 14) 4; 15) 3; 16) 2;
17) 1; 18) 3; 19) 2; 20) 4;
21) 1; 22) 2; 23) 3; 24) 4;
25) 4; 26) 1; 27) 2; 28) 4;
29) 3; 30) 3; 31) 4

జీ-20

ప్రపంచంలోని 20 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల కూటమే జీ-20 లేదా గ్రూప్ ఆఫ్ ట్వంటీ 20. ఇది 1999లో ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్ల సమావేశంగా ఏర్పడింది. అయితే 2008లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం తర్వాత ఇది దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుగా రూపాంతరం చెందింది. ఈ వేదికలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని ముఖ్యమైన అంశాలను చర్చిస్తారు. జీ-20లో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశాలతోపాటు యూరోపియన్ యూనియన్ (ఈయూ) సంస్థకు కూడా సభ్యత్వం ఉంది. జీ-20 దేశాలు.. ప్రపంచంలో మూడింట రెండింతల జనాభా కలిగి ఉన్నాయి. ప్రపంచ జీడీపీలో 85 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం వాటా కలిగి ఉన్నాయి. జీ-20 తొలి శిఖరాగ్ర సదస్సును 2008 నవంబర్‌లో అమెరికా రాజధాని వాషింగ్టన్ డి.సి.లో నిర్వహించారు.

12వ జీ-20 సదస్సు

12వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2017 జూలై 7, 8 తేదీల్లో జర్మనీలోని హాంబర్గ్ నగరంలో నిర్వహించారు.



ఈ సదస్సుకు సౌదీ అరేబియా రాజు సల్మాన్ మినహా మిగతా సభ్యదేశాల దేశాధినేతలు లేదా ప్రభుత్వ నేతల హాజరయ్యారు. సౌదీ అరేబియా తరపున ఆ దేశ మంత్రి ఇబ్రహీం అబ్దుల్ అజీజ్ అల్ - అసఫ్ పాల్గొన్నారు. సభ్యదేశాల నాయకులతోపాటు గినియా, నెదర్లాండ్స్, నార్వే, సెనెగల్, సింగపూర్, స్పెయిన్, స్విట్జర్లాండ్, వియత్నాం దేశాల నేతలు కూడా అతిథులుగా పాల్గొన్నారు. పలు అంతర్జాతీయ సంస్థల అధిపతులు కూడా హాంబర్గ్ సదస్సులో పాల్గొనడం విశేషం. వీరిలో ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఆహార వ్యవసాయ సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థల అధిపతులున్నారు.

హాంబర్గ్ సదస్సులో నేతలు ప్రధానంగా ఉగ్రవాదంపై చర్చించారు. ఉగ్రవాద స్థావరాలను సమూలంగా నిర్మూలించాలని, వాటికి నిధులు, ఆయుధాల సరఫరాను కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని, నిఘా వర్గాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ఉగ్రవాదంపై తన గళాన్ని వినిపించారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న దేశాలపై గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాద నిర్మూలన కోసం మోదీ 11 అంశాల కార్యాచరణ అజెండాను సదస్సులో ప్రతిపాదించారు.

ఉగ్రవాద వ్యతిరేక పోరాటంతోపాటు వాతావరణ మార్పులు, ప్రపంచ వాణిజ్యం, వలసల సమస్య, పెట్టుబడులు తదితర కీలకాంశాలపై సభ్యదేశాల నేతలు చర్చించారు. వాతావరణమార్పులు తప్ప మిగిలిన కీలకాంశాలపై సభ్యదేశాలు ఏకాభిప్రాయాన్ని సాధించగలిగాయి. వాతావరణ మార్పులపై కుదిరిన పారిస్ ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యతిరేకిస్తున్నారు. హాంబర్గ్ జీ-20 సదస్సు సందర్భంగా ఐదు బ్రిక్స్ దేశాధినేతల అనధికార సమావేశం కూడా జరిగింది. ఈ సందర్భంగానే ప్రధాని మోదీ.. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను కలుసుకున్నారు. సదస్సుకు హాజరైన వివిధ దేశాధినేతలతో విడివిడిగా ద్వైపాక్షిక చర్చలు కూడా జరిపారు.

జీ-20 సదస్సులు

సంవత్సరం	ఆతిథ్య నగరం	దేశం
2008 నవంబర్	వాషింగ్టన్ డిసి	అమెరికా
2009 ఏప్రిల్	లండన్	యూకే
2009 సెప్టెంబర్	పిట్స్‌బర్గ్	అమెరికా
2010 జూన్	టొరంటో	కెనడా
2010 నవంబర్	సియోల్	దక్షిణ కొరియా
2011 నవంబర్	కేన్స్	ఫ్రాన్స్
2012 జూన్	లాస్‌కబోస్	మెక్సికో
2013 సెప్టెంబర్	సెయింట్‌పీటర్స్‌బర్గ్	రష్యా
2014 నవంబర్	బ్రిస్బేన్	ఆస్ట్రేలియా
2015 నవంబర్	అంతాల్యా	టర్కీ
2016 సెప్టెంబర్	హాంగ్‌జూ	చైనా
2017 జూలై	హాంబర్గ్	జర్మనీ

13వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2018లో అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో నిర్వహించనున్నారు.

అక్రమాలకు అడ్డాగా మారిన మద్యం దుకాణం

● చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు

చింతలపాలెం, డిశంబర్31 మనం న్యూస్ః మండ ల పరిధిలోని దొండపాడు గ్రామంలో గల మద్య దుకాణం అక్రమ వ్యాపారాలకు అడ్డాగా మారింది. ఈ దుకాణంలో మందుబాబులకు, బెల్ట్‌షాపులకు అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్నారు. ఎంఆర్పీ ధరల కంటే వందకు రూ.15, రూ.20 వరకు బెల్ట్‌షాపుకు అమ్ముతూ అధిక ఆదాయం పొందుతూ గ్రామంలో, చుట్టు పక్కల ప్రాంతముల మందు బాబుల నుంచి అధిక ంగా వసూలు చేయుచున్నారు. ఈ మద్యం దుకాణం సరాసరి సంవత్సరం ఆదాయం సుమారు రూ. కోటి యాభై లక్షల నుంచి రూ.2కోట్ల వరకు అక్రమ ఆదాయం పొందు తున్నారు. ఈ వ్యాపారానికి ఎక్సైజ్ అధికారులు అండదండలతో నిర్వహిస్తుండటంతో గ్రామస్తులు, ప్రజలు పలుమార్లు అధికారులకు విన్నవించిన, ఆధారాలు చూపించిన, ఎటువంటి స్పందన తెలియ పరచక పోవడమే కాక మీరు దరఖాస్తు పెట్టినంత మాత్రాన మేము చర్య తీసుకోవాలని నిబంధనలు ఏమీలేవని ఎక్సైజ్ అధికారులు చెప్పడం విశేషం. విచారణ పేరుతో కాలయాపన చేస్తూ దుకాణాదారులకు మద్దతుగా నిలబడిన ఎక్సైజ్ అధికారులు, ఇటీవల కాలంలో పలుమార్లు ఈ దుకాణంపై అక్రమాలపై వైస్ ఎంపీపీ మధిర సత్యనారాయణ , చింత్రి యాల రవీంద్ర, నన్నెపంగు సత్యం, ఎంపీటీ సీ పుల్లారెడ్డిలు కలసి అధికారులకు, జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ పలుమార్లు ఫిర్యాదు చేసిన స్పందించలేదని తెలిపారు.

ప్రైవేట్ టీచర్స్ ఫోరం మండల అధ్యక్షుడిగా సోమయ్య



సోమయ్యకు నియామకపు పత్రాన్ని అందజేస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

జాజిరెడ్డిగూడెం, డిసెంబర్31మనంన్యూస్ : తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం మండల అధ్యక్షునిగా జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కుంభం సోమయ్య ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కె. జగన్, ఉపాధ్యాక్షులుగా మోదాల సైదులు, డి. శ్రీను, కోశాధికారిగా కె. వెంకన్న, సంయుక్త కార్యదర్శులుగా ఎం. అశోక్, శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి నియామకపు పత్రాన్ని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వీరబోయిన వెంకట్, జిల్లా ఉపాధ్యక్షులు రాంబాయి, అలీ, రాంమ్మూర్తి, నియోజకవర్గ అధ్యక్షుడు జి. లింగమూర్తి, పులిజాల వేణుగోపాల్‌రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

తిరుమలగిరి, డిసెంబర్ 31, మనం న్యూస్ః కామ్రేడ్ మారోజు వీరన్న 56వ జయంతి జనవరి 1వ తేదీని పురస్కరించుకోని ఆదివారం మండల కేంద్రంలోని చౌరస్తాలో సిపియుయస్ఐ నాయకులు కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా సిపియుయస్ఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మారోజు వీరన్న జయంతి స్పూర్తితో రాజ్యాధికారం కోసం ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కడెం లింగయ్య, మాజీ ఎంపిపి కొత్తగట్టు మల్లయ్య,అంజయ్య, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

యువత ఉచిత ఉద్యోగ ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్ః అక్షర ఫౌండేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత ఉపాధి శిక్షణ కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పి ప్రకాశ్‌జాదవ్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ఓ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో నిర్వహించే ఉచిత ఉద్యోగ, ఉపాధి శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఈ శిక్షణ పేద, బీద నిరుద్యోగ యువతకు వరం లాటిందన్నారు. ప్రతి ఒక్క నిరుద్యోగ విద్యార్ధులు కష్టపడి, ఇష్టపడి శిక్షణ పూర్తిచేసి ఉద్యోగంలో స్థిరపడాలని కోరారు. అనవసర ఆలోచనలతో కాలయాపన చేసి, వాట్సాఫ్, ఫేస్‌బుక్‌లతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. సామాజిక సేవలందిస్తున్న అక్షర ఫౌండేషన్‌ను, ఐసిఐసిఐ అకాడమిని అభినందించారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, అధ్యక్ష,కార్యదర్శులు కాకి రాంరెడ్డి, నిరుద్యోగ యువతి, యువకులు పాల్గొన్నారు.

ఉత్తమ్‌ను విమర్శించేస్థాయి మంత్రికి లేదు

నడిగూడెం,డిసెంబర్ 31 మనంన్యూస్ ః కాంగ్రేస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉత్తమ కుమార్‌రెడ్డిని విమర్శించే స్థాయి మంత్రి జగదీశ్వరెడ్డికి లేదని మండల పార్టీ అధ్యక్షులు దేవబత్తిని వెంకటనర్సయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మా టాడుతూ మొన్న మంత్రి చేసిన వాఖ్యలు అకస్పదం అని ఉత్తమ్ మం త్రిగా ఉన్నప్పుడు అనేక ఎత్తిపోతుల పథకాలను రైతులకు అందించారని నేడు మంత్రి జిల్లాగా ఏమి చేశారో చెప్పాలో డిమాండ్ చేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రేస్‌పార్టీని విమర్శిస్తే రాబోయే ఎన్నికలో టిఆర్ఎస్‌పార్టీ గల్లంతు కావటం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు దున్నా శ్రీనువర్కింగ్ ప్రెసెండెంట్ రాజేశ్, తదితరులు ఉన్నారు.

గ్రీన్‌క్లబ్ 2018 క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న గ్రీన్‌క్లబ్ సభ్యులు

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్ః పర్యావరణ పరిరక్షణపై సమాజంలో చైతన్యం తీసుకు రావడానికి బావి తరాలైన విద్యార్థిని, విద్యార్థులో అవగాహన కల్పించడం కోసం సంవత్సరంలోని పర్వదినాలను ఒకవైపు, పర్యావరణ ప్రాముక్యతను తెలిపే దినోత్సవాలను ఒక వైపు ముద్రించి స్థానిక మణిడెంటల్ హస్పిటల్ నందు అధ్యక్షుడు ముప్పరపు నరేందర్‌కుమార్ ప్రాజెక్టు చైర్మన్ డాక్టర్. తోట కిరణ్, మీలా మహాదేవ్, గౌరవ సలహాదారు న్యాయవాది శశిధర్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి మోరిశెట్టి యోగి, కోశాధికారి వుప్పల శ్రవణ్, పిఆర్ఓ ముప్పారపు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు బహురోజు ఉపేంద్రచారి, భాస్కరాచారి, తలమళ్ల హుస్సేన్, ఆలేఖ్య, శ్రీనివాసరెడ్డి, కృష్ణమూర్తి, హేమ, రజని, సువర్ణ, పద్మ, తోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



చెక్కు పంపిణీ చేస్తున్న శంకరమ్మ

హుజూర్‌నగర్, డిశంబర్31 మనంన్యూస్ః ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును యర్రారం గ్రామానికి చెందిన శంభయ్యకు నియోజకవర్గ టీఆర్ఎస్ ఇంచార్జి కాసోజు శంకరమ్మ ఆదివారం అందచేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి శంభయ్య వెన్నపూస ఇబ్బందితో బాధపడుతుండగా ఆపరేషన్‌కు అవసరమగు ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైనట్లు తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు వీరంరెడ్డి శంభిరెడ్డి, వీరస్వామి, అచ్చయ్య, రామాంజనేయులు, శ్రీనివాసరావు, బాల వెంకటేశ్వర్లు, జింకల భాస్కర్‌లు పాల్గొన్నారు.

అర్హులందరికీ ముద్ర రుణాలు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న అజీజ్‌పాషా

హుజూర్‌నగర్, డిశంబర్31 మనంన్యూస్ః అర్హులైన చిరువ్యాపారులందరికి ముద్ర రుణాలను ఇవ్వాలని ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ ఎం.డి అజీజ్‌పాషా అన్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ముద్ర రుణాలు ఇస్తామని చెప్పినప్పటికి అవి ఆచరణలో అమలుకావడం లేదన్నారు. బ్యాంకు షరతులు లేకుండా చిరువ్యాపారస్తులకు, నిరుద్యోగులకు నేరుగా రుణాలందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్.కె మన్సూర్‌అలీ, చింత్రియాల నాగయ్య, మందా వెంకటేశ్వర్లు, ముశం సత్యనారాయణ, కస్తాల ముత్తయ్య, రెడపంగు వెంకటేశ్వర్లు, జాల గురవయ్య, కస్తాల శ్రావణ్, ముక్కంటి, ఆయూబ్, పున్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

జాజిరెడ్డిగూడెం,డిసెంబర్31మనం న్యూస్:సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి గా బుషిగంపల జానయ్య గౌడ్ కోరారు. ఆదివారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ కాంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు కొరకై ఈనెల 7న సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో జరిగే అయుత ధర్మదిక్షలో ప్రతి ఉద్యోగి పాల్గొనాలని కోరారు. 25 నుంచి 30ఏళ్ళు ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించిన వారికి పదవీ విరమణఅనంతరంవారికి, వారికుటుంబాలను భద్రత కల్పించాల్సిన ప్రభుత్వాలు తమ భాధ్యతలన మరిచి సీపీఎస్‌ను తేవడం శోచనీయమన్నారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు ఎం. నవీన్‌కుమార్, పి. గణేష్, వరుణ్, ఎన్. సత్యం తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్ః సూర్యాపేట వాసవిక్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 23వ అధ్యక్షునిగా పబ్బతి ప్రవీణ్‌కుమార్, సెక్రటరీగా బిక్కుమళ్ల నాగేశ్వర్‌రావు, కోశాధికారిగా బచ్చు శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ ఎన్నికలకు సహకరించినశింగిరికొండ రవీందర్, బండారు సత్యనారాయణ, తోట శ్యాంప్రసాద్‌లకుసూర్యాపేట వాసవీక్లబ్ సభ్యులందరికి నూతన కార్యవర్గంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఆదర్శవంతమైన నాయకుడు ఆరిబండి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్, డిశంబర్31 మనం న్యూస్ః ఆదర్శవంతమైన నాయకుడు ఆరిబండి లక్ష్మీనారాయణ అని స్వాతంత్ర్య సమర యోధుడు దొడ్డా పద్మ,దొడ్డా నారాయణరావులు అన్నారు. ఆదివారం ఆరిబండి లక్ష్మీనారాయణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆరిబండి లక్ష్మీనారాయణ నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో నిర్వహించిన పాత్ర మిర్యాలగూడ శాసనసభ్యులుగా చేసిన ప్రజాసేవ నేటి తరం నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెంచికల్‌దిన్నె సర్పంచ్ సుంకరి క్రాంతికుమార్, సీపీఎం నాయకులు వట్టికూటి జంగమయ్య, వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.

1998 డిఎస్సి క్యాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగం కల్పించాలి



తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న డిఎస్సి క్యాలిఫైడ్ అభ్యర్థులు

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్: 1998 డిఎస్సి క్యాలిఫైడ్ అభ్యర్థులకు ఉద్యోగం కల్పించాలని 1998డిఎస్సి సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కె. శ్రీనివాస్, డిమాండ్‌చేశారు. ఆదివారం సంఘం ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తప్పక టీచర్ పోస్టులను ఇచ్చి ఆదుకుంటారని ధృడ విశ్వాసంతో ఉన్న ప్పటికి తీవ్ర జాప్యం చేశార నే కార ణంతో పలువురు డిఎస్సి క్యాలిఫైడ్ అభ్యర్థులు మానసిక సంఘర్షనకు గురై గుండెపోటుతో చనిపోయారని అన్ని రాజకీయ పక్షాలు 98డిఎస్సి క్యాలిఫైడ్ టీచర్లలను ఉద్యో గులుగా ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కో రాయన్నారు. సచివాలయం, మంత్రుల క్యాట ర్స్ చుట్టూ చెప్పులు అరిగేలా తీరుగుతూ మం త్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు, ఎంపీలకు వినతిపత్రాలు ఇచ్చి ఎన్నో కార్యక్రమాలు చేప ట్టామన్నారు. 2018లోనైన ఉద్యోగాలు ఇవ్వా లని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘురామరాజు, కార్యదర్శి ప్రసాద్ రావు, లక్ష్మణ్‌రావు, కుమార్‌గౌడ్,దంతాల రాం బాబు, జి. లక్ష్మయ్య, మున్నయ్య, రామచం ద్రయ్య, మిట్టకోల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, ఇంద్రశేఖర్‌రెడ్డి, మద్యల శ్రీనివాస్, రమణ, అమృతారెడ్డి, కొండా శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అమరగాని క్రిష్ణ.

కోదాడ,డిసెంబర్ 31 మనంన్యూస్ : స్థానిక శనగల రాధాక్రిష్ణ మానసిక వికలాంగుల స్వచ్ఛంద సేవా సంస్థలో బిసి విద్యార్థి సంఘ జిల్లా కన్వినర్ అమరగాని క్రిష్ణ కుమార్తె సంజన 9వ పుట్టినరోజును పురస్కరించుకొని దివ్యాంగులకు అన్నదానం పండ్లు,పాలు కార్యక్ర మాన్ని నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్కరోజు దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మాకు చాలా సంతృప్తిగా ఉందని ఆయన అన్నారు.రాబోయే పుట్టినరోజులు ఇదే ఆశ్రమంలో జరుపుతామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

సావిత్రిబాయి పూలే రాష్ట్ర అవార్డుకు కొల్లు రామతులసి ఎంపిక



రామతులసి (ఫైల్ ఫోటో)

కోదాడ,డిసెంబర్ 31 మనంన్యూస్ : ప్రాథమిక పాఠశాల అనంతగిరి నందు స్కూల్ అసిస్టెంట్‌గా (జీవశాస్త్రం) పనిచేస్తు న్న కొల్లు రామతులసికి,ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఏపూరి వెంకటేశ్వర్లుకి,కస్తూరిబాయిపూలే రాష్ట్ర అవార్డుకు ఎంపికైనట్లు తెలియపర్చారు. నూతన సంవత్సరం జనవరి 3న హన్మ కొండ టౌన్‌లో అంబేద్కర్ భవన్ ఆడిటోరి యంలో జరుగు కార్యక్రమంలో అవార్డును ప్రధాన చేస్తారని ఆమె తెలిపారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా ఉపముఖ్యమంత్రి,విద్యాశాఖామంత్రి కడియ ం శ్రీహరి,బిసి సంక్షేమసంఘ నాయకులు ఆర్ క్రిష్ణయ్య హాజరు కానున్నారు.కొల్లు రామతులసి, మేళ్లచెర్వు, కోదాడ, నల్లబం డగూ డెం,మునగాలలో26 సంవత్సరాలు ఉపాధ్యాయరాలునిగా పనిచేశారు. ఈమె విద్యాభివృద్ధి సామాజిక సేవ,హరితహారం,అక్షరాస్యతలో విశేషకృషి చేసిందని తెలిపారు.

ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి



వివరాలు అడిగితెలుసుకుంటున్న స్పెషల్ అధికారి రవి

తిరుమలగిరి సాగర్ డిసెంబర్ 31, మనం న్యూస్ : గ్రామాలో ప్రతి ఒక్కరు పరిసరాల పరిశు భ్రతను పాటించాలని మం డల స్పెషల్ అధికారి జి. రవి అన్నారు. శనివారం తిరుమలగిరి మండల పరి ధిలోని రంగుండ్ల గ్రామ ంలో మరుగుదొడ్ల నిర్మా ణం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలపై గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాలో పరిసరాల పరిశుభ్రతను పాటించునపుడే అనారోగ్యాలకు బారినప డకుండా ఉంటారని తెలిపారు. శీతాకాలంలో వాతవరణ మార్పు వలన విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. త్వరలో గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంగోతు భగవాన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



మిమిక్రీ ప్రదర్శన ను ఇస్తున్న దృశ్యం

జాజిరెడ్డిగూడెం, డిసెంబర్31మనంన్యూస్: విద్యార్థులు పట్టుదలతో చదవి ఉన్నత స్థాయికి ఎదగాలని మహాత్మాగాంధీ జ్యోతిభాపూలే బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎ. మల్లయ్య కోరారు. ఆదివారం ఆపాఠశాల విద్యార్థులు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వనభోజనాలకు వెళ్లారు. ఈసంద ర్భంగా మిమిక్రీ మాంత్రికుడు వజ్జ ఉపేందర్ మిమిక్రీ ప్రదర్శన ఇచ్చారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు అన్నిరంగాలలో రాణించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు టి. వెంకటేశ్వర్లు, వీరయ్య, మురళీ, సరిత, సాయి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి, మంత్రి, చిత్రపటాలకు పాలాభిషేకం



సీఎం మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగులు

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల వివాహ పోత్సహకము రూ.50వేల నుండి రూ.1లక్ష వరకు పెంచడం పట్ల ఆదివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సిఎం కెసిఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డిల చిత్రపటాలకు తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు షేక్ నయీమ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా షేక్ నయీమ్ మాట్లాడుతూ గతంలో ఏప్రభుత్వం కూడా దివ్యాంగులను పట్టించుకోలేదన్నారు. బంగారు తెలంగాణ సాధనలో దివ్యాంగులను కూడా భాగస్వామ్యం చేసి వారి అభివృద్ధికి బాటలువేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొంగల మధు, నేంద్ర మల్లారెడ్డి, పతాని ప్రభాకర్, కరుణాకర్, నాగరాజు, శంకర్, రమేష్, రాజశేఖర్, వెంకన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీచేయాలి

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్: ప్రభుత్వ శాఖలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీచేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధానకార్యదర్శి బోయినపల్లి రాము రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఉద్యోగ సాధన పోరాట యాత్ర ఆదివారం సూర్యాపేటకే చేరుకున్న సందర్భంగా స్థానిక 60ఫీట్స్ రోడ్డులో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లి రాము మాట్లాడుతూ కొత్త రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం లక్షలాదిగా నియామకాలు చేయడుతుందని ఆశించి ప్రైవేట్ ఉద్యోగాలు వదిలేసి, కోచింగులు పూర్తిచేసుకొని రేయింబవళ్లు నిరీక్షిస్తున్న లక్షలాది మంది నిరుద్యోగుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ప్రాణా లు అర్పించిన యువకులు నేడు ఉద్యోగాలు రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రైవేట్‌రంగంలో కూడా ఉద్యో గాలు తగ్గిపోతూ నిరుద్యోగ సమస్య నానాటికి పెరిగిపో తుంద న్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏ నాయ కుడు గద్దెక్కినా బలమైన విద్యార్థి, యువజన ఉద్యమాల ద్వారా మా త్రమే ఉద్యోగాలు సాధించుకోగలం కాబట్టి ఖాళీగా ఉన్న ప్రభు త్వ ఉద్యోగాలు భర్తీచేయాలని, అందరికి ఉద్యోగాలు కల్పించా లని, అంతవరకు నిరుద్యోగ భృతి చెల్లించాలని ప్రభుత్వాన్ని డి మాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి విజ య్‌కుమార్, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్య, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివరా మకృష్ణ, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి ఎం. సందీప్, నర్సింహ్మారావు, రాము, మధు, శ్రీకాంత్, నాగరాజు, కిరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ ఛైర్మన్ కామిశెట్టి నర్సింహారావు



కామిశెట్టి నర్సింహారావు


కోదాడరూరల్,డిసెంబర్ 31 మనంన్యూస్ : మండల పరిధిలో గణపవరం గ్రామంలోని శ్రీ రామ రంగనాయక స్వామి దేవాలయం నూతన కమిటిని ఆదివారం ఎన్ను కోవటం జరిగింది.దేవాలయ ఛైర్మ న్‌గా గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ కామిశెట్టి నర్సిం హారావు,దర్మకర్తలుగా కుక్కడపు నాగేశ్వరరావు,గండమాళ్ళ వెంక టరావమ్మ,లేంకెల తిరుపతి రెడ్డి, రేపాకుల రామకోటయ్యలను దర్మక ర్తలుగా నియమించటం జరిగింది. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి మరియు కోదాడ టిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావుకి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా వచ్చే మే నెల చివరికల్లా నిర్మాణంలో ఉన్న ప్రహరీగోడ,దేవాలయము,తదితరపనులను పూర్తి చేసి, విగ్రహ ప్రతిష్ట చేస్తామని తెలియజేశారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన శాట్స్ చైర్మన్



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర కాలమాని (క్యాలెండర్) ను ఎల్.బి.స్టేడియంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి తెలంగాణ రాష్ట్ర వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం యొక్క 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. వ్యాయమ ఉపాధ్యాయులకు ఒరిఎంటేషన్ తరగతులను ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తామని, వ్యాయమ విద్య అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని పేర్కొన్నారు. ప్రతి పాటశాలలో వ్యాయమ విద్య ఉపాధ్యాయులను, క్రీడా సదుపాయాలను కల్పిస్తామని తెలిపారు.

వ్యాయమ విద్య ఉపాధ్యాయులు ప్రతి పాటశాలలో తమకున్న వనరులు, వసతులు, ఉన్న సదుపాయాల ద్వారా, రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలనీ, తెలంగాణ గ్రామీణ ప్రాంతాల నుండి మట్టిలోని మనిక్యాలను వెలికితీసి భారతదేశానికి ప్రాతినిథ్యం వహించే విధంగా తీర్చి దిద్దాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 3,900 మంది ప్రభుత్వ వ్యాయమ విద్య ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలనీ శాట్స్ చైర్మన్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు డా. యస్.సోమేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి బి.రాఘవ రెడ్డి, సలహాదారు డా. బాలరాజ్, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్, హైదరాబాద్ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



అర్ధరాత్రి రోడ్డు పనులను పరిశీలిస్తున్న గాంధీ

అర్ధరాత్రి ఎమ్మెల్యే గాంధీ ఆకస్మిక తనిఖీలు

కూకట్‌పల్లి, డిసెంబర్ 31, మనం న్యూస్: శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శనివారం అర్ధరాత్రి పలు ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటన చేశారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలు, కాలనీల్లో రూ. 1.50 కోట్ల వ్యయంతో జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను అర్ధరాత్రి 12 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో అనుసరిస్తున్న నాణ్యతా ప్రమాణాలను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భవిష్యత్ అవసరాల రీత్యా రోడ్ల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. ట్రాఫిక్ సమస్య నివారణ కోసం నాణ్యతతో కూడిన రోడ్లు అవసరమని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయో లేదో తెలుసుకోవటం కోసమే ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్టు ఆయన తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తున్నానని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతను పాటించటం కోసం అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఏఈ హేమునాయక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

ఆస్‌బెస్టాస్‌కాలనీవాసులతో సమావేశం

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆస్‌బెస్టాస్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి హాజరయ్యారు. గత కొంతకాలంగా తాము ఎదుర్కొంటున్న ఇళ్ల సమస్య, రిజిస్ట్రేషన్ల సమస్య గురించి స్థానికులు వారికి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే సమస్యకు పరిష్కారం చూస్తామని తెలిపారు. స్వార్థపరుల చేతిలో మోసపోవద్దని, అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దని స్థానికులకు సూచించారు. టీఆర్ఎస్ నాయకులు సంజీవరెడ్డి, భద్రయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

చెన్నైపై హైదరాబాద్ విజయం

ఆల్ ఇండియా సబ్‌జూనియర్ నేషనల్ క్రికెట్ లీగ్



బెంగళూరు: ఆల్ ఇండియా సబ్ జూనియర్ నేషనల్ క్రికెట్ లీగ్‌లో భాగంగా చెన్నైతో జరిగిన టి20 మ్యాచ్‌లో హైదరాబాద్ ఘన విజయం సాధించింది. సీ.హెచ్. అక్షయ్ ఆల్‌రౌండర్ ప్రదర్శనతో హైదరాబాద్ సునాయసంగా ఈ మ్యాచ్‌ను గెలుచుకుంది. మొదట అక్షయ్ బౌలింగ్‌లో (2/5) మెరువగా, అనంతరం బ్యాటింగ్‌లో కూడా కీలకమైన 15 పరుగులు చేశాడు. దీంతో హైదరాబాద్ 5 వికెట్లతో విజయం నమోదు చేసుకుంది. హైదరాబాద్‌కు ఇది వరుసగా రెండో విజయం. ఆదివారం ఇక్కడ జరిగిన టి20 మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై జట్టు హైదరాబాద్ బౌలర్ల దాటికి నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి కేవలం 68 పరుగులే చేయగలిగింది. పొదుపుగా బౌలింగ్ చేసిన సీ.హెచ్. అక్షయ్ 5 పరుగులు మాత్రమే ఇచ్చి 2 వికెట్లు పడగొట్టారు. మరోవైపు హైదరాబాద్ కెప్టెన్ ఇషాన్ నాగ్ ఆరు పరుగులు మాత్రమే ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన హైదరాబాద్ తడబడింది. వెనువెంటనే వికెట్లు చేజార్చుకుంది. కానీ చివర్లో అక్షయ్ (15), రాహుల్ రెడ్డి (15 నాటౌట్)లు రాణించారు. దీంతో హైదరాబాద్ 8.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 69 పరుగులతో విజయం సాధించింది. ఆల్‌రౌండర్ సీ.హెచ్. అక్షయ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.



కాసాని క్రిష్ణ ముదిరాజ్ స్మారక అకాడమీని

ప్రారంభించిన గేహ్లాట్

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: కాసాని క్రిష్ణ ముదిరాజ్ స్మారక కబడ్డీ అకాడమీని ఆదివారం ముఖ్య అతిథిగా విచ్చేసిన అంతర్జాతీయ కబడ్డీ ఫిడరేషన్, ఏషియన్ ఫెడరేషన్ అధ్యక్షులు జే.ఎస్. గేహ్లాట్ అకాడమీని ఆరంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెంగాణ శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ సంఘం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, డా. మృదుల్ భదురియ, జగదీశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో ‘టీఎంఆర్ టెర్రైన్’

హైదరాబాద్: సదా కస్టమర్ల సంతృప్తికి అంకితమైన టీఎంఆర్ గ్రూప్ కంపెనీకి చెందిన టీఎంఆర్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ‘టీఎంఆర్ టెర్రైన్’ పేరుతో తమ తదుపరి తరానికి చెందిన శాటిలైట్ టౌన్‌షిప్‌ను రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ వద్ద కిషన్ నగర్‌లో నూతనంగా ప్రారంభిస్తున్నది. ఈ సందర్భంగా టీఎంఆర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచస్థాయి జీవనశైలి మరియు మౌలిక సదుపాయాలతో పాలు అన్ని ప్రామాణిక సదుపాయాలను అందించే విధంగా టీఎంఆర్ టెర్రైన్‌ను రూపొందించామన్నారు. ఈ గ్రూప్‌కు చెందిన కంపెనీ అయిన టీఎంఆర్ టెర్రైన్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ తన కస్టమర్లకు నాణ్యమైన సేవలతో పాటు ప్రపంచ స్థాయికి సరిసమానమైన సదుపాయాలతో రూపు దిద్దుకున్న ప్రాజెక్టులను అందించడం ద్వారా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఇప్పటికే ఒక విశిష్టమైన స్థానాన్ని సంపాదించుకుందని చెప్పారు.

కూకట్‌పల్లిలో లింగాయత్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జూపల్లి

కూకట్‌పల్లి, డిసెంబర్ 31, మనం న్యూస్: కూకట్‌పల్లిలోని వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ని స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. లింగాయత్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు రుద్రమదేవి, రామాలయం ఛైర్మన్ ఆనందరావు, సంఘం అధ్యక్షుడు జి.నాగేంద్రప్ప, జి.మల్లికార్జున పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీలో కార్పొరేటర్ పర్యటన



డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

కూకట్‌పల్లి, డిసెంబర్ 31, మనం న్యూస్: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పర్యటించారు. స్థానికులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఆల్విన్‌కాలనీ రెండో ఫేజ్‌లో డ్రైనేజీ రోడ్డుపైన ప్రవహిస్తుందని కాలనీవాసులు తెలపటంతో ఆ ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించాలని సూచించారు. డ్రైనేజీ పనులను త్వరలో పూర్తి చేసి రోడ్డు పనులను ప్రారంభిస్తామని తెలిపారు.

నూతన సంవత్సర వేడుకల్లో ప్రజలు



కేక్‌ను కొనుగోలు చేస్తున్న దృశ్యం

చౌటుప్పల్, డిసెంబర్ 31 మనంన్యూస్: నూతన సంత్సరానికి స్వాగతం పలికేందుకు చిన్నా, పెద్దా అనే తేడా లేకుండ ప్రజలు ఆనందోత్సవాల నడుమ సంబురాలు నిర్వహించుకునేందుకు సిద్దమయ్యారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు స్నేహితులు, సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య వేడుకలు జరుపుకునేందుకు సర్వం సిద్దం చేసుకుంటున్నారు. అందులో భాగంగా బేకరీల వద్ద కేక్‌లు తీసుకోవడానికి ప్రజలు క్యూ కడుతున్నారు. దీంతో బేకరీల వద్ద సందడి నెలకొంది. అదే విధంగా మండల కేంద్రంలోని వెలుగు కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆనందోత్సవాల నడుమ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఒకరికొక్కరు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వికలాంగులు

చౌటుప్పల్, డిసెంబర్ 31 మనంన్యూస్: ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఆదివారం జాతీయ దివ్యాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. దివ్యాంగులు, సవ్యాంగులు వివాహం చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం రూ.1 లక్ష ఇవ్వడం జరుగుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. గతంలో రూ. 50వేలుగా ఉన్న మొత్తాన్ని పెంచడం ఎంతో సంతోషంగా ఉందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తంగడపల్లి గ్రామ సర్పంచ్ ముటుకుల్లోజు దయాకర చారి, ఎన్‌పీఆర్‌డీ గ్రామశాఖ అధ్యక్షులు అరిగె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పాలకూర విష్ణు, తంగడపల్లి జడ్పీహెచ్ఎస్ చైర్మన్ బడేటి సత్యనారాయణ, దివ్యాంగులు మహేశ్వరి, అరుణ, వర్కాల మధు, యాదయ్య, రామాచారి, సుగుణమ్మ, లక్ష్మమ్మ, బుచ్చమ్మ, రేణుక, బియ్య సత్యనారాయణ, మహేష్, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



సమావేశంలో మాట్లాడుతున్న మార్కండేయ

చౌటుప్పల్, డిసెంబర్ 31 మనంన్యూస్: చేనేత సహకార సంఘాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాల సమావేశం ఆదివారం మండల కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా కొయ్యలగూడెం గ్రామానికి చెందిన గంజి మార్కండేయ, ఉపాధ్యక్షులుగా పోచంపల్లికి చెందిన రుద్ర ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా చౌటుప్పల్‌కు చెందిన రాపోలు శ్రీరాములు, సమాయ కార్యదర్శిగా చౌటుప్పల్ గ్రామానికి చెందిన గోశిక ధనుంజయ, కోశాధికారిగా మోత్కూరు చెందిన వేముల నర్సయ్య, డైరెక్టర్లుగా బోగ అంజన్‌దాస్, తిరందాసు భిక్షమయ్య, పులిపాటి యాదగిరి, దుడుకు సత్యనారాయణ, దోర్నాల నరేందర్, కొంగరి జంగయ్య, కందగట్ల గణేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మార్కండేయ మాట్లాడుతూ చేనేత కార్మికులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు.

బానిస స్వభావం నుంచి మహాఆదిగలు విముక్తి కావాలి

చౌటుప్పల్, డిసెంబర్ 31 మనంన్యూస్: బానిస స్వభావం నుంచి మహాఆదిగలు విముక్తి పొందాలని డీఎస్పీ అధినేత విశారదన్ మహారాజ్ అన్నారు. మహా ఆదిగల్లో చైతన్యం కల్గించి రాజ్యాంగ పై అవగాహన కల్పించేందుకు డీఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన మహాకాలినడక ఆదివారం చౌటుప్పల్ మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా విశారదన్ మహారాజ్ మండల కేంద్రంలోని ఫారెస్ట్ గెస్ట్ హౌజ్‌లో విలేకరులతో మాట్లాడారు. జంబూద్వీప జీవన విధానాన్ని తెలియజేయడం కోసం, మహాఆదిగలల్లో బానిస స్వభావము నుంచి మహారాజ్ స్వభావం లోకి రావడానికి పేర్ల చివర మహారాజ్ నామకరణం చేయడం జరుగుతుందని తెలి పారు. మహాఆదిగలు రాజ్యాంగపై అవగాహన పెంపొందించుకోవాలని, రాజ్యాంగం లో వారికి కల్పించన హక్కులను సాధించు కోవాలని ఆయన అన్నారు. 5వేల కిలోమీట ర్‌లు సాగే ఈ పాదయాత్ర అక్టోబర్ 14వ తేదిన వనపర్తిలో ప్రారంభమైన మహాకాలి నడక ఏప్రిల్ 14న వరంగల్‌లో జిల్లాలో ముగియనుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో యాత్ర సమన్వయకర్త దుర్గా ప్రసాద్, మీడియా కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా నాయకులు సెధైలు, నరేందర్, లింగస్వామి, అంబేద్కర్, రాజు, నర్సింహా, మహేష్, వెంకటేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో పర్యటిస్తున్న డీఎస్పీ నాయకులు

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నేరేడుచర్ల, డిశంబర్31 మనంన్యూస్ః కార్మికులందరూ సంఘటితంగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టీఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ కార్మిక విభాగం అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం టీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం మండల అధ్యక్షుడు కొండా రాముగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు రూ.6లక్షల ఇన్సూరెన్స్, లైసెన్స్ ఉన్న డ్రైవర్లకు రూ.5లక్షలు, అసంఘటిత కార్మికులకు 50శాతం కలిగిన వారికి రూ.20వేలు ఇస్తున్నట్లు తెలిపారు. కార్మికుని భార్యకు, ఇద్దరు కుమార్తెలకు డెలివరీ ఖర్చులు ప్రభుత్వం భరిస్తుందన్నారు. కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం రూ.10కోట్లు కేటాయించిందన్నారు. ఆటో కార్మికులకు రోడ్డు ట్యాక్స్ పూర్తిగా రద్దు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, అయిల శంకర్, శ్రీనివాస్, అక్బర్, అంజి, పెండెం వెంకన్న, శివ, బాలరాజు, రమణ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉపేందర్

మోర్చా నియోజకవర్గ అధ్యక్షుడిగా పాషా నియామకం



నియామక పత్రాన్ని అందుకుంటున్న పాషా

గరిడేపల్లి, డిశంబర్31 మనంన్యూస్ః మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన షేక్ పాషాను భారతీయ జనతా పార్టీ అనుబంధ సంఘమైన మైనార్టీ మోర్చా హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షునిగా నియమిస్తూ జిల్లా బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎం.డి అస్లామ్ ఉత్తర్వులను జారీచేశారు. ఈ నియా మక పత్రాన్ని రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి బొబ్బా భాగ్యారెడ్డిలు పాషాకు అందచేశారు. ఈ సందర్భంగా భాగ్యారెడ్డి మాట్లాడుతూ పాషా చేసిన కార్యక్రమాలను అభినందిస్తూ ఈ పదవిని అతనికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు త్రిపురం సురేందర్‌రెడ్డి, , సైదిరెడ్డి, నాగేశ్వరావు, అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థలకు ఊతమిస్తున్న కమిటీ


నేరేడుచర్ల, డిశంబర్31 మనంన్యూస్ః తిరుపతిరావు కమిటీ నివేదిక కార్పొరేట్ విద్యా సంస్థలకు ఊతమిచ్చే విధంగా ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు విచారం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన ఏఐఎస్ఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షలాది రూపాయలు ఫీజుల రూపంలో దండుకుంటున్న కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు ప్రతి 10 శాతం ఫీజులు పెంచడానికి కార్పొరేట్ స్కూల్స్ వారే ఇచ్చిన నివేదికను ప్రభుత్వానికి తిరుపతిరావు కమిటీ అందచేసినట్లుగా ఉందన్నారు. 10శాతం ఫీజులు పెంచాలనే ప్రభుత్వ నిర్ణయం సామాన్యులకు భారంగా మారుతుందన్నారు. కాబట్టి ఫీజులను పెంచాలన్నా ఆలోచనను విరమించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చిలకరాజు శ్రీను, నిఖిల్ చక్రవర్తి, జావీద్, లవకుమార్, శివ, అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ధనుంజయనాయుడు

క్యాలెండర్ ఆవిష్కరణ

చౌటుప్పల్, డిసెంబర్ 31 మనంన్యూస్: చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలోని పద్మజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో 2018 నూతన క్యాలెండర్‌ను ఆదివారం సర్పంచ్ మాచర్ల కృష్ణ, సంఘం అధ్యక్షులు హరికృష్ణ ఆవిష్కరించారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఘనంగా యానాల వీరారెడ్డి 26వ వర్ధంతి

భానుపురి, డిసెంబర్ 31, మనంన్యూస్ః పిడిఎస్‌యు విద్యార్థి ఉద్యమ నాయకుడు కామ్రేడ్ యానాల వీరారెడ్డి 26వ వర్ధంతి ఆదివారం జిల్లాకేంద్రంలోని చంద్రా పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి గంట నాయ్య మాట్లాడుతూ కామ్రేడ్ యానాల వీరారెడ్డి వద్దమాను కోట గ్రామంలో పుట్టి పెరిగి కన్న వారిని, ఊరును, ఇళ్లను వదిలి విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొంటూ నల్లగొండలో చదువుకుంటూ డిగ్రీని పూర్తిచేసి విప్లవ విద్యార్థి నాయకుడిగా ఎదిగాడన్నారు. బడుగు, బలహీన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం శ్రమించేవాడని పార్టీ ఉద్యమ అవసరాల కొరకు దేవరకొండకుపోయి జిల్లా నాయకు డిగా, జిల్లా అధ్యక్షునిగా పనిచేశాడ న్నారు. హిందూ మతోన్మాదానికి జరిగే సభకు ప్రజలను, విద్యార్థులను తరలించే క్రమంలో స్కూటర్ యాక్సిడెంట్‌లో అమరుడైయ్యార న్నారు. ఆ అమరుని ఆశయ సాధన కోసం ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దేశోజు మధు, బొడ్డు శంకర్ ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు శంకర్‌రెడ్డి, నాయ కులు రహీం తదితరులు పాల్గొన్నారు.

పూర్ణయ్యచారి మృతికి సంతాపం

నేరేడుచర్ల, డిశంబర్31 మనం న్యూస్ః మట్టపల్లి విశ్వ బ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రం వ్యవస్థాపక సభ్యుడు పెద్దోజు పూర్ణాచారి మృతి విశ్వ బ్రాహ్మణులకు తీరని లోటని ఆ సత్రం అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య అన్నారు. పూర్ణాచారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నసత్ర నిర్మాణానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, సూరోజు సీతారాములు, రంగాచారి, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

2018 ఆకారంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలికిన విద్యార్థులు



2018 ఆకారంలో ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

చింతలపాలెం, డిశంబర్31 మనంన్యూస్: మండల కేంద్రంలో ఇండియన్ ఎయిమ్స్ స్కూ ల్ విద్యార్థులు 2018 నూతన సంవత్సర ఆకారంలో వినూత్న ప్రదర్శన నిర్వహించి, నూతన సంవత్సరానికి పలికిన స్వాగతం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఎయిమ్స్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపల్ అన్వర్‌రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

తేజటాలెంట్ స్కూల్‌లో వినూత్న ప్రదర్శన



విన్నూత ప్రదర్శనలలో విద్యార్థులు

కోదాడ,డిసెంబర్ 31 మనంన్యూస్ : పట్టణంలో స్థానిక తేజా టాలెంట్ స్కూల్ విద్యార్థులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం పాఠశాల ఆవరణంలో హ్యాపిన్యూయర్ 2018 అంటూ విద్యార్ధిని, విద్యార్ధి అంటూ విన్నూతన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ యం అప్పారావు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో కోదాడ పట్టణ ప్రజలు, నియోజకవర్గ ప్రజలు,జిల్లా ప్రజలు, తెలంగాణ రాష్ట్ర ప్రజలు అన్ని విధాలుగా శుభం కలగాలని,మంచి ఆయు ఆరోగ్యాలతో సుఖశాంతులతో, పసిడి పంటలతో తులతూగాలని దేవుని ప్రార్ధిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఇటి రాంబాబు సారద్యంలో విన్నుతన ప్రదర్శనను నిర్వహించారు.